

## ఘనంగా దీపావళి వేడుకలు

ఘనంగా లక్ష్మీ పూజలు

ఇళ్ల ముందు దీపాల వెలుగులు

మోత మోగిన బాణా సంచాలు

2 లో..


# కరీంనగర్ వార్త



బుధవారం 26, అక్టోబర్ 2022

16 పేజీలు


## రోళ్లవాగు ముంపు పొలాలకు

# పరిహారం ఎక్కడ...?



16వ పేజీలో...

500 ఎకరాల పంట పొలాలు ఎడారిలా దర్శనమిస్తున్న దృశ్యం

రైతులకు పొలాలలో పనులులేక పట్టణాల్లో కూలీలుగా మారిన వైనం

పరిహారం కోసం రైతుల పడిగాపులు

**బీర్‌పూర్,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం నర్సంపల్లి, చర్లపల్లి గ్రామాల మధ్య విస్తరించిన రోళ్లవాగు ప్రాజెక్టును ఆధునీకరించడానికి, కరిగించడానికి ప్రభుత్వం 62 కోట్లు విడుదల చేయగా 5 సంవత్సరాల క్రితం పనులు ప్రారంభించారు. అట్టి పనులు ప్రారంభించినప్పటి నుంచి పలు సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతూనే ఉంది. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు పనులకి సుమారు 130 కోట్లకు ఖర్చు చేశారు. పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రకృతి వైఫల్యం వల్ల భారీ వర్షాల కారణంగా వరదలకు ప్రాజెక్టు ఆనకట్ట తెగిన క్రమంలో ప్రాజెక్టు సమీపంలో ఉన్న నరసింహులపల్లి, చర్లపల్లి గ్రామాల వాగు తెగిపోయి కొట్టుకుపోవడంతో రెండు గ్రామాల రైతుల రాకపోకలు నిలిచిపోయాయి.



## ఆధునీకరణ వైపు

# అడుగులు పడేనా..?

ఆదర్శ అంగన్‌వాడి కేంద్రం పనులు పూర్తేప్పుడు?

చిన్నారులకు అందుబాటులోకి వచ్చేనా?

**కోనరావుపేట,ప్రభాతవార్త:** చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడంతో పాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ ఆరోగ్య సంరక్షణలో అంగన్‌వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అంగన్‌వాడి కేంద్రాలను ఆధునీకరించేందుకు, మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్‌లుగా కొన్ని అంగన్‌వాడి కేంద్రాలను ఆదర్శ అంగన్‌వాడి కేంద్రాలు తీర్చేందుకు నిధులు కేటాయించింది. ఇప్పటికే పోషణ్ అభియాన్ పేరుతో రక్తహీనత తగ్గించి, ఎత్తుకు తగ్గ బరువు, పెరుగుదల, సంపూర్ణ ఆరోగ్యానికి తగిన చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుంది. జిల్లాలో 587 అంగన్‌వాడి కేంద్రాలుండగా, అందులో 258 అంగన్‌వాడి కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయి.

2లో...

ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో

# సైకిల్ ర్యాలీ

జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

16వ పేజీలో...





2 లో..

## సివిల్ సప్లయ్ గోదాములో భారీ

# అగ్ని ప్రమాదం

ఏడు లక్షల గన్నీ సంచులు అగ్నికి ఆహుతి... సుమారు 70 లక్షల ఆస్తినష్టం

26 గంటలుగా శ్రమిస్తున్న అగ్నిమాపక సిబ్బంది.. ఇంకా కొనసాగుతున్న చర్యలు

ఘటనా స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కు సమీపంలోని పౌర సరఫరాలశాఖ గోదాములో మంగళ వారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సివిల్ సప్లయ్ గోదాములో నిల్వచేసిన ఏడు లక్షల గన్నీ సంచులు అగ్నికి ఆహుతి కాగా సుమారు 70 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# రోళ్లవాగు ముంపు పొలాలకు పరిహారం ఎక్కడ...?

మొదటి పేజీ తరువాయి...

ఆ వాగును ఆనుకొని ఉన్న దాదాపు 500 పైచిలుకుకాసు ఉన్న ఎకరాల పంటపొలాల్లో వేసిన వరి నాట్లు ధ్వంసం కాగా 20 నుండి 40 కరెంట్ మెటర్లు వాగులో కొట్టుకుపోగా, 20 ట్రాన్స్ఫర్మర్లు కరెంటు స్తంభాలు కొట్టుకుపోయి భారీ నష్టం వాటిల్లగా తుంగూరు, నరసింహులపల్లి, బీర్‌పూర్, కందెనకుంట, చర్లపల్లి గ్రామాల రైతులకు సుమారు 500 నుండి 1000 ఎకరాల పంట పొలాలు ఉండగా ఆ భూములలో ప్రాజెక్టు తెగిపోవడంతో ఆ ప్రభావానికి ఎడారిలా ఇసుక మేటలు పెద్ద పెద్ద బండరాళ్లు వచ్చి చేరడం జరిగిందని రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. ఈ వైఫల్యం జరిగి సుమారు 3 నెలలు గడిచినా ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారం అందలేదని రైతులు ఆంధోళన చెందుతున్నారు. ప్రాజెక్టు తెగిపోవడంతో పలు గ్రామాల రైతుల పంట పొలాలు పనికి రాకుండా చెడిపోయాయని, అందుకు ఎకరానికి నష్టపరిహారంగా ఎకరాకు 10 వేల చొప్పున అందిచాలని 2 నెలల క్రితం స్థానిక ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కోరగా, ఇప్పటికీ ఆ 10 వేల పరిహారం అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిధ్యం నరసింహులపల్లి, చెర్లపల్లికి వెళ్లాలంటే 20 కిలోమీటర్ల దూరం నుండి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. కొంతమంది రైతులు వారి పొలాల్లో ఇసుక, రాళ్ల తెప్పలుగా పెట్టడంతో ఇసుకను, రాళ్లను తీయడానికి లక్షల్లో ఖర్చు అవుతుందని, ఆ ఖర్చు భరించలేక పొలాలను బీళ్లుగానే ఉంచి, పట్టణాలకు వలసలుగా వెళ్లి కూలీలుగా మారి అక్కడే జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం అందించే ఎకరాకు 10 వేల చొప్పున ఇచ్చే నష్టపరిహారం సరిపోదని పంట పొలంలో వచ్చి చేరిన ఇసుక బండరాళ్లను తరలించేందుకు అయ్యే ఖర్చు లక్షకు పైనే ఉంటుందని, అలా చేసిన కొత్తగా పొలం కొన్న దానికన్నా ఎక్కువ అవుతుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా నాయకులు ప్రభుత్వ అధికారులు ముందుకు వచ్చి రోళ్లవాగు ముంపు పొలాల బాధితులకు న్యాయమైన పరిహారం ప్రభుత్వం అందించే సహాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.



**సంపతి రాజన్న రైతు,తుంగూర్**

రోళ్లవాగు ముంపుకు గురై కాసుకున్న సుమారు 500 ఎకరాల పైచిలుకు పొలాలు ఎలాంటి పంటకు నోచుకోని విధంగా నష్టం జరిగింది. మూడు నెలలు నుండి ఇప్పటివరకు ప్రభుత్వం అధికారులు వచ్చి చూసి వెళ్లడమే కానీ, రైతులకు ఎలాంటి భరోసా పరిహారం విషయంలో ఇవ్వలేకపోయారు. చనిపోయిన పంట పొలాలను బాగు చేయాలంటే ఎకరానికి లక్షపైనే ఖర్చు అవుతుంది. అందుకని పొలాలను బాగు చేయడానికి, మోటర్లుకు ప్రభుత్వం ముందుకు వచ్చి బాధిత రైతులకు సబ్సిడీ రూపకంగా రైతు రుణమాఫీ ఇవ్వాలని కోరుతున్నాం.



**పల్లపు రాజన్న బాధిత రైతు**

రోళ్లవాగు ముంపు భాదిత రైతులు నష్టపోయినందుకు పరిహారం లేక చెడిపోయిన భూములను చదును చేయలేక బండరాళ్లను ఇసుకను తొలగించడానికి రైతుల వద్ద డబ్బులు లేక చెడిపోయిన భూములను బీడు భూములుగా వదిలి పట్టణాలకు వెళ్లి కూలీలుగా మారుతున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాం.

# అధునీకరణ వైపు అడుగులు పడేనా..?

మొదటి పేజీ తరువాయి...

అందులోని జిల్లాలో 9 అంగన్‌వాడీ కేంద్రాలను అదర్శ కేంద్రాలుగా అధునీకరించేందుకు నిధులను కేటాయించారు. అందులో భాగంగా కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి 3 వ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆదర్శ కేంద్రంగా ఎంపిక చేశారు. కేంద్రాన్ని అధునీకరణకు రూ.5.60 లక్షల నిధులు మంజూరు చేశారు. కానీ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ అసంపూర్తిగా నిర్మాణాలు చేపట్టి వదిలిపెట్టారు. దీంతో కలెక్టర్ ప్రత్యేక నిధులు విడుదల చేయడంతో పెండింగ్ పనులు చేసేందుకు సర్పంచ్ గోపు పర్శరాములు ముందుకు వచ్చారు. చిన్నారులకు ఆహ్లాదం కలిగించేలా గోడల పై రకరకాలుగా బొమ్మలను, ఇంద్రధనస్సులు వేయడంతో పాటు ఆటల కోసం ఆట వస్తువులు,కాంపౌడ్ వాలు,మూత్రశాలలు వంటివి నిర్మించాలి. దీంతో ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రం పనులు పూర్తి చేసుకోని,చిన్నారులకు అందుబాటులోకి వస్తుందా అనే అనుమానాలు కలిగిస్తుంది. కానీ ఇప్పుడు సర్పంచ్ గోపు పర్శయ్య రూ. 3లక్షల నిధులతో కంపౌడ్ వాలుతో పాటు మూత్రశాలలు,సెల్పులు, కిటికిటీలు పెట్టించేందుకు పనులు చేస్తున్నారు.మరో రూ.1.50 వేలతో రంగులను కూలీలతో వేయిస్తున్నారు.కొద్ది రోజుల్లోనే అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు అందుబాటులోకి వస్తే, కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రం నిలువనుంది.



**త్వరలోనే అందుబాటులోకి..: గోపు పర్శయ్య, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ వట్టిమల్ల గొల్లపల్లి**

మండలంలో ఒక్కటే ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిక చేయగా, అందులో గొల్లపల్లిని ఎంపిక చేశారు. కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పనులు రూ.4.50 వేలతో పెండింగ్ పనులు చేయిస్తున్నాను. రంగులు,కిటికిలు, సెల్పులు ఏర్పాటు చేయిస్తున్నాను. త్వరలోనే ఆదర్శ అంగన్‌వాడీగా చిన్నారులకు అందుబాటులోకి తీసుకవస్తా.

# సివిల్ సప్లయ్ గోదాములో భారీ అగ్ని ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

కాగా మంగళవారం రోజున టెక్స్‌టైల్ పార్కు సమీపంలోని పౌరసరఫరాల గోదాములో సాయంత్రం ఒక్కసారిగా దట్టమైన పొగలు వ్యాపించి మంటలు చెలరేగాయి. సివిల్ సప్లయ్ గోదాములో అగ్ని ప్రమాదం చోటు చేసుకుందన్న సమాచారం తెలుసుకున్న రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు ఘటనా స్థలానికి చేరుకొని రెండు ఫైరింజన్లను పిలిపించి గోదాములో భారీగా ఎగిసిపడ్డ మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారు. మంగళవారం సాయంత్రం నుండి బుధవారం సాయంత్రం వరకు ఫైర్ సిబ్బంది 26 గంటలుగా శ్రమిస్తే గోదాము నుండి ఎగిసిపడుతున్న మంటలు తగ్గుముఖం పట్టాయి. గోదాములో మంటలు ఎగిసిపడకుండా అర్ధరాత్రి వరకు పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చేందుకు అవకాశం ఉందని ఫైర్ సిబ్బంది తెలిపారు. ఈ ఘటన స్థలాన్ని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ



సంఘటన స్థలంలో దగ్గర ఉండి సివిల్ సప్లయ్ జిల్లా అధికారి హరికృష్ణ, డిఎస్‌వో జితేందర్‌రెడ్డిలు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కాగా ఈ ఘటన స్థలంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.







# ఘనంగా దీపావళి వేడుకలు

మొదటి పేజీ తరువాయి...







**మల్యాల, ప్రభాత వార్త:** చీకటిని పారద్రోలి వెలుతురును ప్రసాదించే దీపావళి పండుగతో జీవితాల్లో ఎన్నో ఉన్నత లక్ష్యాలు నెరవేరుతాయని భావించి చిన్న పెద్ద తేడా లేకుండా దీపావళి పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. దీపావళి పండుగ రోజు తమ కోరికలు నెరవేరాలని కోరుకుంటూ, ఇళ్ళల్లో లక్ష్మీ పూజలను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా తమ ఇంటిల్లిపాది మరింత అభివృద్ధి చెందాలని చీకటి నుండి వెలుతురులోకి తమ జీవితాలు వెలగాలని ప్రమిదలతో మహిళలు తమ ఇళ్ళ ముందు భక్తి శ్రద్ధలతో దీపావళి దీపాలంకరణతో పండుగను వైభవంగా జరుపుకున్నారు. దీంతో పండుగ రోజు పల్లెల నుండి పట్టణాల వరకు విద్యుత్ దీపాలు ప్రమిదల కాంతులతో నిండిపోయాయి. మల్యాల మండలంలో దీపావళి సందర్భంగా చిన్నారుల నుండి మహిళలు, యువకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. దీంతో పల్లెలు టపాసుల శబ్ధలతో మార్మోగాయి. పలు దుకాణాల ముందు రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణ చేసుకొని తమ వ్యాపారాల అభివృద్ధికై లక్ష్మి పూజలను కూడా జరుపుకున్నారు. దీపావళి రోజు పలు నూతన వ్యాపారాలను కూడా పలువురు ప్రారంభించారు. పండుగ సందర్భంగా ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించగా పలువురు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలను సందర్శించి స్వామివారులను దర్శించుకున్నారు.

## విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తిని పెంపొందించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

ప్రాధమిక స్థాయి విద్యార్థులలో మౌళిక, భాష, గణిత అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తొలిమెట్టు ఫౌండేషనల్ లిటరసీ మరియు న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) అమలు కొరకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకడమిక్ సంవతత్సరానికి సంబంధించిన ఎఫ్ ఎల్ ఎన్ పురోగతిపై మండల నోడల్ అధికారుల స్పందన తెలుసుకొని, తగు సూచనలు సలహాలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నెల మండల స్థాయిలో సబ్జెక్టుల వారి ఉపాధ్యాయులకు వర్క్‌షాప్స్ నిర్వహించాలని శిక్షణ వలన బోధనపై ఆసక్తి పెరుగుతుందని, తద్వారా ప్రాధమిక స్థాయి విద్యార్థులకు అవసరమైన సబ్జెక్టు ప్రణాళిక ప్రకారం అమలు చేసుకోవాలన్నారు. ప్రతి మండలంలోని మోడల్, ఐడియల్ పాఠశాలలను ఎంపిక చేసి బోధన, అభ్యాసన మెరుగుపరుచుకునే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. విద్యార్థుల పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలపై కనీసం వారానికొకసారి గ్రామంలో క్షేత్ర ప్రదర్శనకు తీసుకెళ్లి పేరేంట్ ్స, టీచర్స్ సమావేశం నిర్వహించి పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా విద్యాశాఖాధికారి ఎండి అబ్దుల్ హై, మండల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంపల్లి టూ రామగిరి ఇసుక దందా

రామగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లోకి ప్రతినిత్యం తెల్లవారు జామున పదుల సంఖ్యాల ట్రాక్టర్లో అనుమతులు లేని ఇసుక దందాను ఖమ్మంపల్లి టూ రామగిరికి కొందరు దళారులు కొనసాగిస్తున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగరి మండలంలోని నిత్యం రోజు తెల్లవారు జామున 2గంటల నుంచి 6గంటల మధ్యలో ఖమ్మంపల్లి నుంచి అనుమతులు లేకుండా పదుల సంఖ్యాల ట్రాక్టర్లో అతి వేంగతో మంథని-పెద్దపల్లి ప్రధాన రోడ్డు నుంచి ఇసుక దందాను పలువురు దళారులు కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవలే సంబంధిత అధికారులు డేగ కన్నతో నిఘా వేసి పట్టుకుంటుకున్నారు. అయితే నాలుగు రోజులు మాములుగా ఉన్న దందా దళారులు మళ్ళీ ఇసుక దందాను కొత్త ఎత్తుగడ వేశారు. అందులో భాగంగా సంబంధిత శాఖలోని ఒక్కరిద్దరు కింది స్థాయి (కొందరు) సిబ్బంది సహాకారంతో అక్రమ ఇసుక దందా వ్యాపారులు నిత్యం తెల్లవారు జామున 2గంటల నుంచి 6గంటల మధ్యలో కొనసాగింస్తున్నారని తెలుస్తోంది. అయితే గమన ర్హమే టంటే సంబంధిత శాఖలోని ఒక్కరిద్దరు కింది స్థాయి (కొందరు) సిబ్బందే ఈ అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లకు ఎస్కాడ్‌గా వ్యవహా రింస్తున్నారని గుసగుసలు వినిపి స్తున్నాయి. ఈ అక్రమ ఇసుక వ్యాపారంకు సహాకరిస్తున్నా కిందిస్థాయి (సిబ్బందిని) ఒక్కరిద్దరిని గుర్తించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని అదే విధంగా ప్రభుత్వం ఆదాయంను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం

### గొల్లపెల్లి మండల నూతన కమిటీ నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గొల్లపల్లి మండల శాఖ జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంపెల్లి హన్మండ్లు మాట్లాడుతూ బిజెపి,ఆర్‌ఎస్ఎస్ చేస్తున్న కుట్రలో భాగంగానే రాజ్యాంగాన్ని అమలుచేయడం లేదు కాబట్టి బారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని లక్ష్యంతో అలాగే నూతనంగా నిర్మిస్తున్న అత్యున్నత భారత పార్లమెంట్ భవనానికి డా.బి.ఆర్ అంబేద్కర్ పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే నవంబర్ 07వ తేదీనా పెగడపల్లిలో జరిగే భారత రాజ్యాంగ రక్షణ మహాదర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అలాగే నూతన కమిటీ నియామకంలో గౌరవ అధ్యక్షులుగా కొల్లూరి స్వామి,అధ్యక్షులుగా కొత్తూరి రాజేశం,ఉపాద్యాక్షులుగా రెడపాక ఇందూర్ బెక్కం నర్సయ్య,ప్రదాన కార్యదర్శిగా చెవులమద్ది సంతోష్,కార్యదర్శి మోకెన చందు,లింగంపెల్లి రవి,సంయుక్త కార్యదర్శి చిర్ర అనిల్,కోశాదికారి పురాణం అంజయ్య,కార్యవర్గ సభ్యులు చిర్ర చందు,వడ్లూరి హన్మండ్లు,కలగాని బాబు,నలవాల సురేష్,రేగుల పెద్దయ్య,నాగరాజు,మకిలి స్వామి,మారంపెల్లి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జెఏసి జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి సుంచు మల్లేష్,జిల్లా ఉపాధ్యాక్షులు మంతెన లక్ష్మణ్,బరిగెల నరేష్,ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు దూడ భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ దీపావళి సమ్మేళనం

### కాలుష్యంపై అవగాహన సమావేశం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం దీపావళి పండుగ సందర్భంగా ధరూర్ క్యాంపులోని సంఘ కార్యాలయంలో దీపావళి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలుష్యంపై అవగాహన సమావేశం జరిపారు. జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా వాయుకాలుష్యం మితిమీరిన పరిస్థితులను వివరించారు. దేశంలోని పలు నగరాల్లో దీపావళి సమయంలో కాలుష్యం గరిష్ట స్థాయికి చేరడాన్ని ప్రస్తావించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వీలైనంత వరకు టపాసులకు దూరంగా ఉండడం మంచిదన్నారు. రేపటి తరానికి వాయుకాలుష్యంపై అవగాహన కల్పించాల్సిన అవసరం సీనియర్ సీటిజన్స్ తమపై ఉన్నందున టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహరావు సూచనలు మేరకు ఈ అవగాహన సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌మెన్ జీఆర్ దేశాయ్,మున్సిపల్ కౌన్సిలర్ కూసురి అనిల్ కుమార్,జిల్లా సీనియర్ సీటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్ రెడ్డి,కోశాదికారి వి.ప్రకాష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు,కె.సత్యనారాయణ,జాయింట్ సెక్రెటరీలు విఠల్,నాయకులు దేవేంధర్‌రావు,భీమయ్య,నర్సయ్య,నారాయణ,వెంకట్‌రెడ్డి,బోబ్బాటి కరుణ,వివిధ సంఘాల ప్రతినిధులు బండారి విజయ్,పుప్పాల నర్సింహరావు,,వొడ్నాల వెంకటేషం,పి.మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ శివారు గ్రామమైన సూరయ్యపల్లి గ్రామప్రవేశంలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ గ్రామ మాజీ సర్పంచ్ కరుణ కృష్ణ, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు మంగళవారం ఆర్అండ్‌బి డిఇ, మంథని ఎస్సైకి ఫిర్యాదు చేశారు. మంథని మున్సిపల్ కౌన్సిలం ఒకరు తన ఇక్కడ ఎకలవ్యుని విగ్రహం ఏర్పాటు కోసం అక్రమంగా రోడ్డుకు మధ్యలో నిర్మాణం చేపట్టాడని వారు పేర్కొన్నారు. ఈ నిర్మాణంతో గ్రామంలోనికి వాహానాలు రావాలంటే ఇబ్బంది కరంగా మారుతుందని వారు పేర్కొన్నారు. ఇక్కడ విగ్రహాన ఏర్పాటు చేస్తున్న నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని వారు కోరారు. వీరితో ఆపాటు ఆర్ల నాగరాజు,ఎరుకల సురేశ్, చెరుకుతోట శారద. పుష్పలత మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించిన మెట్‌పల్లి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



టిఎస్ బిపాస్ నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలోని బిడీ కాలనీ, హైవే రోడ్ అనుకుని అక్రమంగా నిర్మాణం చేపట్టిన మొత్తం 7 నిర్మాణాలను మెట్‌పల్లి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం మంగళవారం జెసిబితో తొలగించింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, ఆర్ అండ్ బి ఎఇ వేణు, ఫైర్ ఆధికారి వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ మెట్‌పల్లి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పందిళ్ళలో చెక్కు అందజేత

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని పందిళ్ళ గ్రామంలో టిఆర్ఎస్ కార్యకర్త కొండిల్ల మధు చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మృతి చెందాడు. టిఆర్ఎస్ ప్రభుత్వం మధుకు టిఆర్ఎస్ పార్టీ తరపున ఇన్సూరెన్స్ చేయగా మృతునికి రెండు లక్షలు మంజూరు కాగా ఆ చెక్కును ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మృతిని భార్య స్వరూపకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, తహసీల్దార్ అనుపమరావు,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్‌యాదవ్,సింగిల్ విండో చైర్మన్లు చదువు రామచంద్రారెడ్డి,గజవెల్లి పురుషోత్తం,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొట్టే సుజాత రవీందర్,రైతు బంధు మండల కన్వీనర్ నిదానపురము దేవయ్య, సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, ఎంపీటీసీ మాదాసు సువర్ణ రామచంద్రం,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## తాటిచెట్టుపై నుండి జారిపడిన గీత కార్మికుడికి తీవ్రగాయాలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమ టిపల్లి గ్రామానికి చెందిన చుక్క వీరన్నగౌడ్ వృత్తిలో భాగంగా సోమ వారం తాటిచెట్టు ఎక్కి కల్లు తీసుకొని దిగుతున్న సమయంలో ప్రమాదవ శాత్తు మోకుజారి తాటి చెట్టుపై నుండి క్రింద పడగా నడుముకు చేతులకు తీవ్రగాయాలైనట్లు తోటి గీతకార్మికులు తెలిపారు. బాధితుడిని హుటాహుటిన జమ్మికుంటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సను అందించిన అనంతరం మెరుగైప వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బాధితుడిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గౌడ కులస్తులు చుక్క వెంకన్నగౌడ్, బిక్కన్నగౌడ్, రాజేష్‌గౌడ్, మూడేడ్ల రాజయ్య, చెట్ల వీరయ్యలు కోరారు.

## చేనేత రంగంపై జీఎస్టీ రద్దు చేయాలని నిరసన

పెగడపల్లి - ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం చేనేత రంగంపై జీఎస్టీ 5 శాతం ఆమలు చేయాలనే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని పెగడపల్లి మండల వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్ అధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రికి జీఎస్టీ తక్షణమే రద్దు చేయాలని పోస్ట్ కార్డులు రాసి నిరసన తెలిపారు. చేనేత రంగంపై జీఎస్టీని రద్దు చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆందె వెంకటేశం, గాలిపెల్లి సత్తయ్య, జుంజురు రాయమల్లు, చేనేత ఐక్య వేదిక పెగడపల్లి మండల అధ్యక్షులు పన్నాటి గంగాధర్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు పశువుల కొట్టం దగ్ధం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వేంపల్లి వెంకట్రావుపేట గ్రామంలో దీపావళి పండగ ఓ కుటుంబంలో విషాదం నింపింది. వివరాళ్ళోకి వెళితే...వెంపల్లి వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన రొడ్డ లచ్చన్న తండ్రి రాజనర్సయ్య(65) వృత్తీరీత్యా మత్స్యకార్మికుడు. కాగా ఆయన కొడుకులు చేపలు పట్టి జీవిస్తు ఉండేవారు. కాగా పండుగ సందర్భంగా చుట్టుపక్కల ఉండేవారు టపా కాయలు పేల్చుతూ వేడుకలు నిర్వహిస్తూన్న సమయంలో ప్రమాదవశాత్తు అందులో నుండి ఒక తారా జువ్వ వచ్చి వారి పశువుల కొట్టంలో పడింది. అది ఎవరుగమనించక పోవడంతో రాత్రిపూట ఒకేసారి వారి కొట్టంలో నుండి మంటలు పెద్ద ఎత్తున ఎగిసి పడ్డాయి. చుట్టుపక్కల వారిని పిలిచి ఆ మంటలు అర్పడానికి ఎంతో ప్రయత్నించనప్పటికి ఫలితం లేకపోయింది. వారి పశువుల కొట్టంలో ఉన్న ఎండుగడ్డితో పాటు కొట్టం పూర్తిగా దగ్ధం అయింది. కాగా ఆ మంటల్లో చేపలు పట్టడానికి ఉపయోగించే వల, తెప్పలు, ఎడ్లబండి, సైకిల్ వివిధ సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆధికారులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు నాలుగు లక్షల ఆస్థినష్టం వాటిల్లిందని తెలిపారు. కాగా కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం ఆందించి ఆదుకోవాలని ప్రభుత్వంను కోరారు.

# ఒపెన్ టెన్త్, ఇంటర్ అవకాశాన్ని వినియోగించుకోండి

## -నవంబర్ 10 చివరి తేది

## - జిల్లా కో ఆర్డినేటర్ సి.హెచ్. నాగేశ్వర్‌రావు

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఒపెన్ స్కూల్ సొసైటి ద్వారా అందించే ఒపెన్ టెన్త్, ఒపెన్ ఇంటర్ అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎక్స్‌లెంట్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఒపెన్ టెన్త్, ఒపెన్ ఇంటర్ స్టడి సెంటర్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. ఒపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు గడువు ముగిసిన రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 1 నుండి నవంబర్ 10 వరకు స్పెషల్ ఆడ్మిషన్స్ డ్రైవ్‌గా గడువును విదించిందని అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. రెగ్యులర్‌గా చదవలేక ఉన్నవారికి ఈ ఒపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లను పొంది అదివారం విద్యాభ్యాసం కొనసాగించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కునమల్ల దేవానంద్, స్టడి సెంటర్ కో ఆర్డినేటర్ భక్తు విజయ్‌కుమార్ పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెం. 9652608597 ను సంప్రదించాలని కోరారు.

## 27న పట్టణ బంద్‌కు ఐకాస పిలుపు

చొప్పదండి ప్రభాతవార్త:

పెరిగిన ఇంటి పన్నులను తగ్గించాలనే డిమాండ్‌తో ఐక్యకార్యచరణ సమితి ఈ నెల 27న చొప్పదండి పట్టణం స్వచ్ఛంద బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఐక్య కార్యచరణ సమితి సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో నివసిస్తున్న ప్రతి ఇంటి సమస్య మున్సిపల్ పన్నుల భారం తగ్గింపు చేయాలని అన్నారు. శాంతియుత నిరసనలో భాగంగా ఈ నెల 27న గురువారం పట్టణంలో వాణిజ్య, వ్యాపార సంస్థలు,విద్యా సంస్థలు, పెట్రోల్‌బంకులు, టిఫిన్ సెంటర్లు, హోటల్లు, అన్ని బ్యాంకులు, వైన్సులు, చిరు వ్యాపారులు,కార్మికులు, కర్షకులు, పట్టణప్రజలందరూ బందు పాటించి ఐకాసకు మద్దతు ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇంటిపన్నులను తగ్గించే వరకు ఉద్యమం అగదని అన్నారు. ప్రజలందరూ అర్థం చేసుకుని సహకరించాలని కోరారు.

## ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తాం

### -చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర..



రైతుల నుండి పతి ధాన్యం గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అందుకు ధాన్యం కొనుగోలు కేంద్రా లలో ఇబ్బందులు లేకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులదేనని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆరు మండలాల ఎపిఎంలతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆరు మండలాల ఐకేపి కొనుగోలు కేంద్రాల బాధ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త




విజయానికి ప్రతీకగా, చీటికిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా దీపావళి పండుగను జరుపుకుంటాము. ప్రతీ సంవత్సరం అశ్వయుజ అమావాస్య రోజున దీపావళి పండగను కన్నుల పండువగా నిర్వహించుకుంటాము. పట్టణ ప్రజలు, వ్యాపారుస్థులు దీపావళి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఇండ్లలో, వ్యాపారస్థులు దుకాణాల్లో లక్ష్మీదేవి పూజలు చేపట్టి, స్వీట్లు పంపిణీ చేశారు. కాగా చిన్నారులు టపాసులు పేలుస్తూ ఆనందోత్సహాల మధ్య గడిపారు. ఈ మేరకు ప్రజలు తమ ఇళ్లలో, దుకాణాల్లో దీపాలను అందంగా అలకరించి, పువ్వులతో ముస్తాబు చేశారు.

# సూర్యగ్రహణం ఎఫెక్ట్

## పలు ఆలయాల మూసివేత

కోరుట్ల, ప్రభాతవార్త



సూర్యగ్రహణం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలను ఉదయం నుండి గ్రహణం కాలం వరకు మూసి వేశారు. స్థానిక శ్రీవేంకటే శ్వరాలయం, శ్రీసాయి రామాల యం, శ్రీఅష్టలక్ష్మీ ఆలయం, శ్రీఅయ్యప్ప దేవాలయం, శ్రీశివ మార్కండేయ కోటి నవదుర్గాలయం, శ్రీత్రిశక్తి మాతాలయాలతో పాటూ శ్రీవేణు గోపాలస్వామి, శ్రీమహదేవస్వామి ఆలయాలను ఉదయం నుండి రాత్రి వరకు మూసివేసినట్లు ఆయా ఆలయాల అర్చకులు తెలిపారు. గ్రహణ కాలం అనంతరం ఆలయంలో ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, ప్రత్యేక పూజలు నిర్వహించి, బుధవారం ఉదయం నుండి భక్తులకు దర్శనాలు కల్పిస్తామని తెలిపారు.

## మునుగోడులలో కోరుట్ల

# నాయకుల ప్రచారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ గెలుపు కోసం కోరుట్ల టీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరక నారాయణపూర్ మండలం పుట్టపాలక గ్రామంలో నియోజకవర్గ నేతలు ఈ నెల 8నుండి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ మహిళలకు, యువకులకు, రైతులకు, చేనేత కార్మికులకు, ఇతర గ్రామా ప్రజలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమ్య, దుంపల రాజనర్సయ్య, వినోద్, శివప్రసాద్, ఫయాం, సనావొద్దీన్, ఫయిాం, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

# ఘనంగా దీపావళి సంబరాలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగను ఇల్లందకుంట మండలం లోని గ్రామ గ్రామాన ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. దీప మాళికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలా హలంతో వెల్లి విరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండి వంటల గుమ గుమలు, బాణాసంచా చప్పుళ్ళతో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి.

# ధుర్యోధనుడి పాత్రలో అదుర్స్ అనిపించిన సీనియర్ అసిస్టెంట్

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల తహసీల్దార్ కార్యలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దేవరాజు రవీందర్‌రవు వైజాగ్‌లోని కళాభారతి ఆడిటోరియంలో తిరుపతి కోనేటి సుబ్బారావు దర్శకత్వంలో ఆదివారం ప్రదర్శించబడిన 'భారతంలో బాహుబలుడు అనే నాటకం'లో ధుర్యోధనుడి పాత్రను పోషించి అదుర్స్ అనిపించారు. చిన్న తనం నుండి నాటకాల మీద మక్కువతో తన 12 ఏట నుండి నాటకాలను ప్రదర్శిస్తూ ఇప్పటి వరకు 762 ప్రదర్శనలు చేసి తన కళా నైపుణ్యతను నిరూపించుకుని అందరి మన్ననలను పొందారు. అతని ప్రతిభను మండల తహసీల్దార్ టి.మాధవి, డిప్యూటి తహసీల్దార్ వరలక్ష్మీ, గిరిధవర్ రవి, జూనియర్ అసిస్టెంట్ శశిధర్, వీఆర్ఏలు, మండల ప్రజలు అభినందించారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన ఆర్.ఎమ్.పి వైద్యుడు దిడ్డి శ్రీనివాస్ , బూజునూరు గ్రామానికి చెందిన రమేష్ అనే గ్రామీణ వైద్యుడు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలకు మండల ఆర్.ఎమ్.పి సంఘం ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జయమూర్తి, ప్రధాన కార్యదర్శి పంజాల తిరుపతి, కోశాధికారి కోడం శంకర్, సభ్యులు సమ్మయ్య, రవీందర్, సురేష్, మహేందర్, రహమాన్, సదానందం ,అర్జున్, కరుణాకర్, రమేష్, రాజేశం, అశోక్ కుమార్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను

# ఏర్పాటు చేయాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలో ధాన్యం నిలువలు పేరుకుపోతున్నాయి కావున వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం రాశుల వద్ద రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లా బాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఇప్పటికీ పంట కోతలు మొదలై సుమారు ఇరవై రోజులు దాటిపోయిందని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారని,



ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు తెప్పలుగా నిలువలు పేరుకుపోతున్నా ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం సిగ్గుచేటని రైతు ప్రభుత్వం అని చెప్పుకునే వారు రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుర్ర రాములుగౌడ్, పెద్దిగారి శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ గజ్జెల రాజు, దీటి నర్సింలు, ఆగుళ్ళ రాజేశం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఆనంద నిలయంలో దీపావళి సంబరాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ఆనంద నిలయంలో కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో చిన్నారులతో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటి వైద్య నిపుణులు డా. ముదస్సర్ ,పిఆర్‌టియు తెలంగాణ అసోసియేషన్ సభ్యులు అలిశెట్టి రాజులు పాల్గొని మాట్లాడుతూ చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకోవడం జరుగుతుందని, అందరూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగని జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అలిశెట్టి మాధవి, డింపు, వార్డెన్ శభాన, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరాభవన్‌లో పుట్టినరోజు వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ స్థానిక ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి కుటుంబానికి అత్యంత ఆప్తుడు గాజుల రాజేంధర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కలిసి గాజుల రాజేంధర్ జన్మదిన వేడుకలు జరిపి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాలక్ష్మి దేవాలయంలో సామూహిక ధనలక్ష్మి పూజలు

మంథని - ప్రభాతవార్త



దీపావళి పర్వదినాన్ని పురస్క రించుకుని సోమ వారం పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంల సామూహిక ధనలక్ష్మి పూజలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణం లోని మండపంలో వేదపండితులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరించి సామూహికంగా ధనలక్ష్మి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాదంతో పాటు పూజలో ఉంచిన రూపాయి బిల్ల అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 27న మండల సర్వసభ్య సమావేశం

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్ అధ్యక్షుతన నిర్వహించే ఈ సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు తప్పక హాజరు కావాలనీ కోరారు. మండలంలో జరిగిన అభివృద్ధి పనులు, నిర్వహించాల్సిన అభివృద్ధి పనుల పై సమీక్ష జరుగుతుందనీ, సభకు హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో రామకృష్ణ కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన ఎనగందుల స్రవంతికి సీఎం సహాయ నిధి చెక్కును టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అందజేశారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ అవరణలో స్రవంతికి మంజూరైన సీఎం సహాయ నిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.66 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, టీఆర్ఎస్ నాయకులు దేవరకొండ తిరుపతి, జీవన్‌గౌడ్, తిరుపతి, ప్రవీణ్, రాజేశంగౌడ్ తదితరులు ఉన్నారు.

## భారతీయులందరికీ ఒకే డీఎన్ఏ

- మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు

వేములవాడ, ప్రభాతవార్త :



భారతీయులందరిదీ ఒకే డీఎన్ఏ అని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసగర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ భారతీయులందరిదీ ఒకే డీఎన్ఏ అని మాట్లాడారని తెలిపారు. ప్రపంచ చరిత్రలో మన పురాతన భారతదేశం అనేక విభాగాలుగా విడిపోయిన తర్వాత కూడా మనమందరం కలిసి ఉన్నామంటే సాంస్కృతి వారసత్వమే వచ్చే మన సంప్రదాయాలు డీఎన్ఏ ఒకటి అని తెలియజేస్తున్నాయని చెప్పారు. భారతదేశంలో ఆర్థిక అసమానతలు తొలగిపోవాలన్నారు. ధనవంతులు ధనవంతులుగా పేదలు పేదలుగా మిగిలిపోకుండా ఉండాలంటే పేదరిక నిర్మూలనతో పాటు ఆర్థిక అసమానతలు తొలగిపోయేందుకు కృషిచేయాలని ఆర్ఎస్ఎస్ నాయకులు దత్తాత్రేయ హస్బలే చెప్పిన విషయాలు గుర్తు చేసుకోవాలన్నారు. ఆర్థిక అసమానతలు తొలగితే ప్రపంచంలో భారతదేశం విశ్వ గురువుగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, బిజెపి జిల్లా నాయకులు గోపు బాలరాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబానికి బియ్యం అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన పాత్రికేయుడు వినోద్‌రావు కుటుంబానికి టీఆర్ఎస్ నాయకులు బియ్యం అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వినోద్‌రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యంను అందజేశారు.



ఇక్కడ టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్‌లు ఫోరం కన్వీనర్ గోపు పర్శయ్య, సర్పంచ్ గంగాధర్, మాజీ సెస్ డైరెక్టర్ తిరుపతి, సింగిల్ విండో డైరెక్టర్ పల్లం సత్తయ్య, మండల యూత్ అధ్యక్షుడు జీవన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మద్దతుగా ప్రచార నిర్వహణ

తిమ్మాపూర్, ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆదేశం మేరకు చుండూరు మండలం ధోనిపాముల గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను వాళ్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## పోలీస్ పరీక్షల్లో పాసైన అభ్యర్థులకు శరీర దారుఢ్యపై ఉచిత శిక్షణ



రామగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియలోని పరిసర ప్రాంతాలకు చెందిన వారు, కార్మికుల పిల్లలు ఇటీవలే జరిగిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల్లో ఉతీర్ణత సాధించిన అభ్య ర్థులకు ఉచితంగా ఈవెంట్‌లపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వరరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వివరల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని పరిసరా ప్రాంతాలకు, కార్మికుల పిల్లలకు, విశ్రాంతి ఉద్యోగుల పిల్లలు ఇటీవలే తెలంగాణ రాష్ట ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల్లో ఉతీర్ణత సాధించిన అభ్యర్థులకు ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా శరీర దారుఢ్యకు సంబంధించిన మూడునెలల కాలంపాటు శిక్షణను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత శిక్షణకు ఈ నెల 30లోపు పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల్లో ఉతీర్ణత సాధించిన అభ్యర్థులు మాత్రమే ధ్రువపత్నాని జత చేసి ఏరియా కార్యయంలోని పర్సనాల్ విభాగంలో అందజేయాలని ప్రకటనలో కోరారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా గంగరాజం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా ఎల్ల గంగరాజం, కరబూజ రవీంధర్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అంజయ్య పేర్కొన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రిటైర్డ్ ఉద్యోగుల(2022-2025) ఎన్నికలు ఆదివారం రాత్రి వరకు హోరాహోరీగా జరిగాయని పేర్కొన్నారు. ఇందులో ఎల్లా గంగరాజం ప్యానల్ సంపూర్ణంగా విజయం సాధించాలని ఎన్నికల అధికారి తెలిపారు. కోశాధికారిగా మెట్ట మల్లికార్జున్, అసోసియోషన్ అధ్యక్షులుగా వనమాల సత్యనారాయణ, ఉపాధ్యాక్షులుగా 1. ముంతాజ్‌భెగం, 2. సిరికొండ గంగారాం, 3. నర్సయ్య, ప్రచార కార్యదర్శిగా మహేష్, సత్యనారాయణ రావు, కార్యదర్శిగా 1. పెద్దిరెడ్డి కమాలాకర్ రెడ్డి, 2. పనగంటి దత్తాద్రి, ఆర్గనైజింగ్ సెక్రటీరిలుగా 1. బండ వెంకట్‌రెడ్డి, 2. తునికి రాఘవులు, 3. ముద్దం కనకతార, జాయింట్ సెక్రెటరీగా 1. గుండేటి గంగాధర్, 2. కంటే సత్య నారాయణలు ఎన్నికయ్యారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు విశ్వేశ్వరరెడ్డి అభినందించారు. అనంతరం నూతన అధ్యక్ష,కార్యవర్గం తమ విజయానికి కృషి చేసిన మండల యూనిట్ల కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. నూతన అధ్యక్షుడు గంగరాజును విశ్వగాయత్రి పరివార్ సభ్యులు సన్మానించారు.

మెటుపల్లి వార్త

## ఈనెల 28లోపు దోస్త్ ద్వారా డిగ్రీ అడ్మిషన్‌లు దరఖాస్తు చేసుకోండి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బి.ఎ., బి.కాం. ప్రథమ సంవత్సరం కోర్సుల్లో చేరడానికి 'దోస్త్ అన్‌లైన్' ద్వారా ఈనెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28లోగా డిగ్రీ అన్‌లైన్ ద్వారా అడ్మిషన్ చేసుకోవటానికి విద్యార్థులకు అవకాశం ఇచ్చిందని అందుకోసం అర్హులైన అభ్యర్థులు నిర్ణీత సమయంలో దరఖాస్తులు చేసుకోవాలని వివరించారు. ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు, తత్ సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు నేరుగా కళాశాలలో సంప్రదించాలని కోరారు. మెట్‌పల్లి, కోరుట్ల నియోజకవర్గాలకు చెందిన వివిధ మండలాల్లోని ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని,సమాచారం కొరకు 9491324066ను సంప్రదించాలని కోరారు.

## బిసి గర్జన కరపత్రాల ఆవిష్కరణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



బిసి గర్జన కరపత్రాలను పట్టణంలో బిసి ఉపకులాల బహుజన గళం లింగంపల్లి నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 60సం.లుగా బిసి, సామాజిక వర్గాల, అగ్రవర్ణాలు రాజకీయ పాలనలో బందీలుగా ఉన్నాయన్నారు. నియోజకవర్గం యావత్ బిసి, ఉపకులాలు సంఘటితమై మన హక్కులను మన నాయకులతో సాధించుకోవాలని తెలంగాణ బిసి గర్జన ఉపకులాల రాజ్యాధికారం కొరకై ఉద్యమం కార్యాచరణ రూపుదిద్దుకుంటుందన్నారు. ఈ పోరటానికి యావత్ కోరుట్ల నియోజకవర్గం బిసి, ఉపకులాల రాజ్యాధికారంకై పార్టీలకు అతీతంగా మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు పిలుపునిచ్చారు. ఈ అగ్రవర్ణాల పాలన అంతమై బిసి, మైనార్టీ ఎస్సి, ఎస్టి సమానత్వ దీపావళి పండుగలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొమొరెడ్డి విజయ్ ఆజాద్, పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దీన్, కొండ ప్రవీణ్, పెంట ప్రణయ్, ప్రతాప్, ఎండి రజాక్, విమల్, లింగన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ తగాదాలతో సొంత మేనల్లుడిని హత్య చేసిన మేనమామ

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన పల్లెపు ప్రశాంత్ 26 అనే యువ కుడు వెల్డర్‌గా పనిచేస్తు జీవి స్తున్నాడు. ఇదే గ్రామంలో ఉండే తన మేన మామ రాజమౌళితో కుటుంబ తగాదాలను ఉన్నాయి. ప్రశాంత్ మేనమామ కూతురైన పూజితను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఆ పెళ్లి ఇష్టంలేని రాజమౌళి కుటుంబ బిడ్డకు ఎంత చెప్పినా వినకపోవడంతో పెళ్లి చేశారు. అప్పటినుండి ప్రశాంత్ ద్వేషం పెంచుకున్న కుటుంబం అవకాశం కోసం ఎదురుచూస్తు ఆదివారం సాయంత్రం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లడంగా కాపుగాసిన గండికోట రాజమౌళి,గండికోట వెంకటస్వామి,గండికోట మల్లేశం,గండికోట రజిత తమ వెంట తెచ్చుకున్న కర్రలతో దాడి చేయగా రక్తం మడుగులో పడి ఉన్న ప్రశాంత్‌ను 108ను కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. మృతిని తల్లి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో కాంస్య పథకం సాధించిన మాధురి

### -సన్మానించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్‌రెడ్డి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
ఈనెల 22,23లలో హనుమకొండలో జరిగిన 8వ తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో షాట్‌పుట్, డిస్కస్ త్రో అండర్ 20 విభాగంలో మెట్‌పల్లి మండలంలోని వెంపేట గ్రామానికి చెందిన సామన్య రైతు మక్కబొట్ల గణేష్ కూతురు మాధురి(20) కాంస్య పథకంగా సాధించగా మాధురిని మెట్‌పల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం గంగాధర్‌రెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగాధర్‌రెడ్డి



మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతిభకనబరిచి మరిన్ని విజయాలు సాధించి మెట్‌పల్లి ప్రాంతానికి క్రీడల్లో గుర్తింపు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి కార్యదర్శి గాజంగి జయకృష్ణ, బిజెవైఎం మండలాధ్యక్షుడు పీసు రాజేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## జోడో యాత్ర మొబైలేషన్ కమిటి మెంబర్‌గా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో మొదలైన రాహుల్ గాంధీ జోడో యాత్ర మొబైలేషన్ కమిటి మెంబర్‌గా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు నియమకమైనట్లు టిపిసిసి డెలిగేట్ మెంబర్ ఎల్లాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం మల్లాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్రలో కోరుట్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొనాలని తెలిపారు. మధ్య తరగతి ప్రజల కోసం రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు అందరు మద్దతుగా నిలవాలని ఇట్టి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. బిజెపి ఆధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తుందని తెలిపారు. ఇటు రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతూన్నారాని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో రెండు ప్రభుత్వాలకు ప్రజలు బద్ది చెబుతారాని తెలిపారు. జువ్వాడి నాయకత్వంలో జోడోయాత్రకు తరలివెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల ఎంపిటిసి-2 సత్తమ్మ-మల్లయ్య, కోటగిరి ఆనంద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం మిషన్ దీక్ష ను విజయవంతం చేయాలి

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామ కృష్ణ కాలనీలో...ఈనెల 26నుండి నవంబర్ 5వరకు గో వందేమాతరం మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గో దీక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నమో మిషన్ వందే మాతరం, వీర బ్రహ్మేంద్ర స్వామి గోశాల నిర్వాహకులు వీరమద్విరాజ్ తెలిపారు. ప్రముఖ పీఠాదిపతి శివ లింగం స్వామిజీ, పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో 11రోజులపాటు పలు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే మంత్రి గంగుల కమలాకర్, ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యే రసమయి బాల కిషన్, జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక నాయ కులు హాజరౌతున్నారు. సుభాష్‌నగర్ గో శాలను ఏర్పాటు చేసి 25ఏళ్ల గడిచా యన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గో దీక్ష కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు కుమార్, కనుపర్తి మురళి, శ్రీకాంత్, రవి, పర్శరాం ఉన్నారు.

## స్పార్క్ ఫెస్ట్ నిర్వహణ

తిమ్మాపూర్, ప్రభాతవార్త :



తెలంగాణ మైనారిటీ గురుకులాల విద్యాసంస్థ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా స్పార్క్ ఫెస్ట్ నిర్వహించారు. ఇట్టి స్పార్క్ ఫెస్ట్ లో తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల మానకొండూర్ బాయ్స్-1కు చెందిన విద్యార్థి జి.రిత్విక్ కారుణ్య, ఇంటర్ ప్రథమ సంవత్సరం క్విజ్(సీనియర్)విభాగంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి తెలంగాణ మైనార్టీ గురుకులాల కార్యదర్శి బి.షఫీఉల్లాహ్ చేతుల మీదుగా షీల్డ్, ప్రశంశా పత్రం తీసుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా జి.రిత్విక్ కారుణ్య ను ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు కాళ్లతో చిగురుమామిడిలో జన్మించిన వింత లేగదూడ

### సూర్యగ్రహణం రోజే జననం కావడం విశేషం, ఆసక్తిగా చూస్తున్న జనం

చిగురుమామిడి, ప్రభాతవార్త



సూర్య గ్రహణం రోజే ఆవుకు రెండు కాళ్ళతో ఒక వింత లేగదూడ అవయవ లోపంతో జన్మించిన ఘటన చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళ వారం రోజున జరిగింది. దీంతో ఆసక్తిగా గ్రామ స్తులు సదరు లేగదూడను చూడటానికి వందల సంఖ్యలో తరలి వస్తున్నారు. గ్రామానికి చెందిన పెసరి కొమురయ్య అనే రైతు తాను పెంచుకుంటున్న ఆవుకు తొల్సారు కాన్పు కాగా నాలుగు కాళ్లతో జన్మించాల్సి ఉండగా లేగదూడ కేవలం రెండు కాళ్ళు అవయవ లోపంతో జన్మిచడం జరిగిందని రైతు అంటున్నాడు. మంగళవారం రోజున సూర్యగ్రహణం కావడం, అదే రోజు ఆవు ప్రసవించడం, రెండు కాళ్ళతో లేగదూడ జన్మిచడం పట్ల గ్రామస్తులు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. ఎటువంటి అనారోగ్యం లేకుండా లేగదూడ మాత్రం ఆరోగ్యంగా రెండు కాళ్ళతో ఉండటం విశేషం.

## సుందరగిరిలో మిషన్ భగీరథ నిరంతర లీకేజీతో అవస్థలు

### నెలల నుండి నిత్యం నరకం చూస్తున్నామంటున్న గ్రామస్థులు

చిగురుమామిడి, ప్రభాతవార్త
చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథ మంచినీటి పైపు లైన్ల లీకేజీతో నీరు రోడ్డుపై యథేచ్ఛగా పారుతుండటం, ఇట్టి దృశ్యం మంగళవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. సమీప స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రాథమికోన్నత పాఠశాల నుండి బొమ్మనపల్లి ఎక్స్ రోడ్డు వరకు రోడ్డుకు అత్యంత సమీపంలో మిషన్ భగీరథ లీకేజీతో నడవటానికి ఇబ్బంది అవుతుందని, రోడ్డుపై కూడా నిత్యం నీరు పారుతుందని అంటున్నారు. గత కొన్ని నెలలుగా ఈ విధంగా నీరు లీకేజీ అవుతుందని భగీరథ అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామపంచాయితీ అధికారులకు కూడా పట్టింపు లేదని అంటున్నారు. మిషన్ భగీరథ అధికారులే పట్టించుకోవాలని, మిషన్



భగీరథ లీకేజీతో తమకు ఎలాంటి సంబంధం లేదని సుందరగిరి గ్రామపంచాయితీ అధికారులు అనడం ఆశ్చర్యం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇట్టి నిరంతర లీకేజీని అరికట్టాలని లేదంటే మిషన్ భగీరథ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

## వార్త ఎఫెక్ట్...

### - 'ఏకరూపం..రెండవ జత బహుదూరం' కథనానికి స్పందన



**సిరిసిల్ల, ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రెండవ జత పూర్తిస్థాయిలో పంపిణీ జరగలేదు. వార్త దిన పత్రిక పరిశోధనలో మొదటి యూనిఫాం జతలో ఒక షర్టు మాత్రమే ఇచ్చారు, ప్యాంటు ఇవ్వలేదు. అలాగే రెండవ జత ఇంతవరకు అందలేదు. దీంతో ఇట్టి విషయంపై వార్త దినపత్రికలో 'ఏకరూపం..రెండవ జత బహుదూరం..' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా విద్యాధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దర్జీ వద్ద నుండి యూనిఫాం తీసుకువచ్చారు. వాటిని విద్యార్థులకు పంపిణీ చేయాల్సి ఉంది. జిల్లాలో పూర్తిస్థాయిలో పంపిణీ చేసి పేద విద్యార్థుల కష్టాలు తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు

**రుద్రంగి, ప్రభాతవార్త**



హిందువులకు అత్యంత ప్రధానమైన పండుగల్లో ఒకటైన దీపావళి వేడుకలను రుద్రంగి మండల కేంద్రంతో పాటు మండలంలోని మానాల, దెగావత్ తండా, గైదిగుట్ట తండా తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలో ్ల ముందుగా ఇంటింటా లక్ష్మి పూజలు చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం రాత్రి సమయాల్లో ఇంటింటా దీపాలను వెలిగించి, బాణాసంచా పేల్చి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సర్పంచ్ ప్రభలత, మానస, ఎంపీటీసీలు మండల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి పాడి పంటలు బాగుండాలని ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు, దీపావళి వేడుకలు





**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రజలు భక్తిశ్రద్ధలతో లక్ష్మి పూజలు, దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం దీపావళి పండుగను పురస్కరించుకుని ఏ ఇంట్లో చూసినా లక్ష్మిదేవి పూజలు చేస్తూ మహిళలు లక్ష్మి దేవిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. ఈ దీపావళి పండుగ అజ్ఞానపు చీకట్లను తొలగించి మన జీవితాల్లో వెలుగులు నింపాలని ఆ అమ్మవారిని ప్రార్థిస్తూ దీపావళి పండుగ వేడుకలను ప్రతి ఇంట ఘనంగా నిర్వహించుకున్నారు. దీపావళి పండుగ ద్వారా ప్రతి ఇంట్లో లక్ష్మి కటాక్షం కలగాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం ఆనావాయితీగా వస్తుంది. గత మూడు సంవత్సరాలు కరోనా మహమ్మరి కారణంగా ప్రజలు సంతోషకరంగా ఏ పండుగ చేసుకోలేదని, ఆ దేవుడి దయ వల్ల ఈ సంవత్సరం అన్ని పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జమ్మికుంట పట్టణ ప్రజలు చాలా ఆనందంగా దీపావళి పండుగను జరుపుకోవడం జరిగింది. జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు, భక్తులు టపాసులు పేల్చి ఆనందోత్సవాల మధ్య దీపావళి పండుగ వేడుకలు జరుపుకున్నారు.

# వరి కుప్పల వద్ద వాలిపోతున్న దళారులు...

### - ఒక లారీకి 1200 కిలోల చొప్పున నష్టపోతున్న రైతులు

### - తరుగు పేరిట రైతులను ముంచి కోట్లకు పడగలెత్తుతున్న వైనం..



**సిరిసిల్ల, ప్రభాతవార్త**

కొన్నేళ్లుగా సకాలంలో వానలు కురుస్తుండడంతో సిరిసిల్ల జిల్లాలో వరి సాగు విస్తీర్ణం పెరిగింది. రైతులు తొలకరి కన్నా ముందుగానే జూన్ ఆరంభంలో ఉన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి పంట చివరి దశకు చేరుకుంది. 20 రోజులుగా కోతలు ప్రారంభించగా, ప్రస్తుతం ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే ధాన్యం కోసిన రైతులు తక్కువ ధరకు దళారులకు ధాన్యం అమ్ముకుంటున్నారు. మిగతా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోళ్ల కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో రైతులు ఖరీఫ్‌లో పత్తి, కంది ఎక్కువగా సాగు చేసేవారు. నాలుగు సంవత్సరాలుగా వర్షాలు సమృద్ధిగా కురవటం,



భూగర్భ జలాలు పెంపుతో వరి సాగుకి మొగ్గు చూపుతున్నారని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్‌లో రైతులు వేసిన దానికంటే ఎక్కువగా రైతులు వరి ధాన్యాన్ని పండించినట్టు తెలుస్తుంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వరి పంట కోతలు 20 శాతానికి పైగా పూర్తయినట్లు సమాచారం. ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. గత సంవత్సరం వరి ధాన్యం కంటే ఒక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కువగా కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

### తక్కువ ధరకే ధాన్యం అమ్మకాలు...

ప్రభుత్వం 'ఏ' గ్రేడ్ ధాన్యం క్వింటాల్ రూ.2060, సాధారణ రకానికి రూ.2040 ప్రభుత్వం రైతులకు చెల్లిస్తుంది. ఇటీవల వరుసగా వానలు కురుస్తుండడంతో ధాన్యాన్ని ఆరబెట్టి, నిల్వ చేయడానికి రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. ఇదే అదనుగా భావించి సిరిసిల్లకు చెందిన ఒక మిల్లరే దళారీగా అవతారం ఎత్తి రైతులను నట్టేట ముంచుతున్నారు. క్వింటాట్ రూ.1600 మాత్రమే కట్టబెడుతున్నాడు. బస్తాకు 40 కేజీలకు బదులుగా 41.500 కేజీలు అంటే కిలోన్నర తరుగు పేరిట రైతులు నష్టపోతున్నామన్నారు. బ్రోకర్ లారీలో 800 బస్తాలు లోడ్ చేస్తారు. తరుగు పేరిట దళారుకి కిలోన్నర ఇన్ టూ ఎనిమిది వందల బస్తాలు అంటే సిరిసిల్లకు చెందిన బ్రోకర్ ఒక రోజుకు ఇలా పదుల సంఖ్యలో లారీలు తరలిస్తున్నారు. ఒక్క లారీలో ఒక్కో బస్తాకు కిలోన్నర చొప్పున మొత్తం 800 బస్తాలకు 1200 కిలోలు రైతుల వద్ద అదనంగా అంటే సుమారుగా 20 వేల రూపాయలు మరియు లాభంతో ఈ విధంగా



రైతులను దోచుకుంటున్నారు. వీటిని దళారులు సూర్యపేటకు మిల్లర్లకు అము ్మతున్నారు. అక్కడ మిల్లర్లు, ఒకటి, రెండు రోజుల్లోనే డబ్బులు బ్రోకర్‌కు ఇస్తున్నాడు. అయినా దళారి వారం, పది రోజులైనా రైతులకు డబ్బులు ఇవ్వడం లేదు. అమ్ముకుంది నష్టానికి అయినా ఈ విధంగా కూడా వారిని నట్టేట రైతును ముంచుతున్నారు. సిరిసిల్ల జిల్లాలో ఎల్లారెడ్డిపేట, పదిరె, దూమాల, ఆవునూర్, ముస్తాబాద్, గంభీరావుపేట గ్రామాల నుండి లారీలు తరలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు త్వరగా అధికారులు ప్రారంభించి రైతులను దళారుల నుంచి కాపాడాలని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అట్రాసిటి పరిరక్షణ సమితి సిరిసిల్ల కోకన్వీనర్‌గా అరుణ్

**రుద్రంగి, ప్రభాతవార్త**



అట్రాసిటి పరిరక్షణ సమితి సిరిసిల్ల కోకన్వీనర్‌గా గసికంటి అరుణ్ ఎన్నికయ్యారు. నేషనల్ అట్రాసిటీ ప్రివెన్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ మరియు రాష్ట్ర కార్యదర్శులు మార్వాడి సుదర్శన్, బెస్త నరేష్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోకన్వీనర్‌గా రుద్రంగి మండలానికి చెందిన గసికంటి అరుణ్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ త్వరలో రాజన్న సిరిసిల్లలో జాతీయ అట్రాసిటి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మండల కమిటీలు గ్రామ కమిటీలు వేస్తామన్నారు. జాతీయ అట్రాసిటీ పరిరక్ష సమితి కోకన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ యాక్టుపై అవగాహన కల్పించడమే కాక, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీలపై భారీ కుట్ర జరుగుతోందని, ఎస్సీ, ఎస్టీలను వేరు చేసి రిజర్వేషన్లను మరియు అట్రాసిటీ యాక్ట్‌ను తొలగించాలని అగ్రవర్ణాలు కుట్ర పన్నుతున్నారన్నారు. అది గమనించని కొందరు ఎస్సీ, ఎస్టీలు తాత్కాలిక ఆనందం కోసం అగ్రవర్ణాలతో చేతులు కలిపి భవిష్యత్తులో మన పిల్లల భవిష్యత్తు మనమే పాడు చేసుకుంటున్నామనే విషయాన్ని గమనించలేకపోతున్నామన్నారు.

## విద్యార్థులకు రాగి జావా పంపిణీ



**చందుర్తి, ప్రభాతవార్త :**

శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు బెంగుళూరు వారి ఆధ్వర్యంలో చందుర్తి మండలం మల్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం రాగి జావా పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గట్టు లక్ష్మి నారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్పంచ్ లక్ష్మినారాయణ గ్లాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో సత్యసాయి ట్రస్టు వారు అల్పాహారంగా రాగి జావా అందించడం మంచి కార్యక్రమం అన్నారు. ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు మాట్లాడుతూ చిన్నారులు ఉదయం ఆహారంగా రాగి జావా తీసుకోవడం వల్ల శారీరకంగా క్రమక్రమంగా ఎదుగుదల ఉంటుందని దీంతో వారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇట్టి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు బెంగూళూర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి బాబు, ఉపాధ్యాయులు గుణుకుల శ్రీనివాస్, బైరి మానస, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నాలయంలో సహస్ర దీపాలంకరణ

**మల్యాల, ప్రభాత వార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటుగా ఆలయ మండపంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ఓం ఆకారంలో దీపాలంకరణ నిర్వహించారు. ఆలయంలో రంగురంగుల దీపాలను వెలిగించి వేడుకలను ఘనంగా జరిపారు.

# తెరుచుకున్న వేములవాడ రాజన్న ఆలయం





**- యథావిధిగా భక్తుల దర్శనాలు**

**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం సూర్యగ్రహణం అనంతరం ఆలయం తెరుచుకుంది. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ తర్వాత సూర్యగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేశారు. సాయంత్రం ఐదు గంటల 35 నిమిషాల తర్వాత ఆలయ సంప్రోక్షణ పుణ్యావచనం తర్వాత స్వామివారి దర్శనానికి భక్తులకు అనుమతించారు. భక్తులు పుణ్యస్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రారంభానికి సిద్ధమౌతున్న జ్ఞాన సరస్వతి ఆలయం

**- అమ్మవారు దర్శనం ఇచ్చిన స్థలంగా ప్రసిద్ధి - డిసెంబర్ 9న విగ్రహ ప్రతిష్టాపన**

**చొప్పదండి ప్రబాతవార్త:** చొప్పదండి పట్టణంలో అత్యంత ప్రసిద్ధి కలిగిన అతి ప్రాచీనమైన శివ కేశవ ఆలయం తూర్పు దిశగా జ్ఞాన సరస్వతి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ ఆలయం ప్రారంభానికి సిద్ధమౌతుంది. ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ కమిటి వేల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్మాణ పనులనువేగవంతం చేస్తున్నారు. జ్ఞాన సరస్వతి ప్రధాన ఆలయంగా లక్ష్మి, లలితాదేవిలు ఉప ఆలయాలుగా మూడు గర్భగుడులు పూర్తి స్థాయిలో రూపుదిద్దుకున్నాయి. ఆలయం ఆవరణలో విఘ్నేశ్వరుని మండపం, పంచముఖ ఆంజనేయస్వామి మండపాల నిర్మాణం పూర్తి కాగా, చిన్న చిన్న పనులు మిగిలి ఉన్నాయి. ఆలయ సమీపంలోనే చొప్పదండికి చరిత్రను ఆదారంగా చేసుకుని సర్పదండి అనే పేరు ఉండడంతో నాగసర్పంపై మానసదేవి కోలువై ఉన్న మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇదే ఆలయ ప్రాంగాణంలో నవగ్రహాల మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు. యాగశాలకు, బోగశాలకు నిర్మాణం కోసం పనులను ముమ్మరం చేస్తున్నారు. ఈ పట్టణంలో నిర్మించే జ్ఞాన సరస్వతి ఆలయ స్థలానికి ప్రశస్థి ఉందని వాసికేక్కింది. ఈ మేరకు జ్ఞాన సరస్వతి లక్ష్మి, లలితదేవిల గర్భగుడులు బెస్మెంట్ లెవల్‌కు వచ్చిన సందర్భంలో జ్ఞాన సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన చోట అమ్మవారు జ్యోతి రూపంలో వెలిసి శివలింగ ఆకారంలో





రూపుదిద్దుకున్నట్లు ఆదారాలు ఉన్నాయి. ఈ సమీంలో ఉన్న శివ కేశవ ఆలయంలోని సిసి పుటేజిలను జ్ఞాన సరస్వతి ఆలయ కమిటి నిర్వహకులు పలువురిగ్రామస్తుల సమక్షంలో అర్చకుల ఆద్వర్యంలో పరిశీలించగా 2015జనవరి 3న శనిత్రయోదశి నాడు సాయంత్రం ఐదు గంటల యాబై ఏడు నిమిషాల నుండి ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల యాబై ఏడు నిమిషాల వరకు జ్యోతి రూపం శివ లింగాకారంలో దర్శనం అయినట్లు సిసి పుటేజిలో ఆదారాలు లభించాయి. ఈ సిసి పుటేజిలు లభించిన సమయంలో పలువురు గొర్ల కాపరులు, పాదాచారులు జ్యోతి దర్శనం ఇచ్చిన ప్రదేశం నుండి వెళ్లిన కాని అది నరదృష్టికి అందలేదు. ఈ సంఘటన సిసి పుటేజిలో దర్శనం ఇవ్వగానే విషయం తెల్సుకున్న భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి జ్ఞాన సరస్వతి ప్రతిష్టాపన స్థలం చోట ప్రత్యేక పూజలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో జ్ఞాన సరస్వతి ఆలయాలు ప్రసిద్ధికెక్కినవి. చాలా తక్కువగా ఉన్నావి. బాసరా, అనంతసాగర్, వర్గల్, ప్రాంతాలలో సరస్వతిమాత దేవాలయాలు ఉన్నాయి. చొప్పదండి పట్టణంలో నెలకొన్న సరస్వతి మాత ఆలయం రాష్ట్రంలో 4వ ఆలయంగా ప్రసిద్ధికెక్కనున్నది. డిసెంబర్ 7,8 తేదిలలో ప్రత్యేక పూజలను నిర్వహించి డిసెంబర్ 9న విగ్రహ ప్రతిష్టాపనకు ముహుర్తం నిర్ణయించినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ మేరకు అన్ని రకాల పనులను వేగవంతం చేస్తున్నారు. పలువురు దాతల సహాకారంతో అమ్మవారి అనుగ్రహంతో ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాతృత్వం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన దాతృత్వాన్ని చాటకున్నారు.దీపావళి వేడుకల్లో బాణాసంచా కాల్చే సమయంలో కంటికి గాయాలయ్యి సరోజిని దేవి కంటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికోసం ఆర్థికసాయం చేశారు.ఎమ్మెల్సీగా తనకు లభించే నెల వేతనం నుంచి బాధితుల చికిత్సకు అవసరమయ్యే మొత్తాన్ని ఆసుపత్రి అధికారులకు అందించారు.తెలంగాణ జాగృతి నాయకులు ఈ సాయాన్ని ఆసుపత్రి వైద్యులకు అందించారు.అంతేకాకుండా బాధితులకు తోడుగా ఆసుపత్రికి వచ్చే కుటుంబ సభ్యులకు మూడు రోజుల పాటు భోజన వసతిని ఏర్పాటు చేశారు.ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి దీపావళి వేడుకల్లో బాణాసంచా కాల్చుతూ కంటికి గాయాలైన వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లను కల్వకుంట్ల కవిత కోరారు.



## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని వెంటనే రద్దు చేయాలి

**- జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** చేనేత కార్మికుల సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకొచ్చేందుకు లక్షలాదిగా ఉత్తరాలు రాయాలని మంత్రి కెటిఆర్, కల్వకుంట్ల కవితక్క ఇచ్చిన పిలుపు మేరకు నేడు జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ప్రధానిమంత్రి నరేంద్రమోదికి ఒక పోస్ట్ కార్డుని రాశారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు, చేనేత ఉత్పత్తులపై ఉన్న 5 శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని, చేనేత కార్మికులకు సంబందించిన సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి,ఇప్పుడు దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా చేనేత ఉత్పత్తులపై పన్ను వేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో యావత్ భారత జాతిని ఏకతాటిపై నడిపించిన చేనేత వస్త్రాలపైన పన్ను వేసిన తొలి ప్రధాని మోడీనేనని విమర్శించారు. దేశంలో రెండో అతిపెద్ద రంగమైన చేనేతపై వెంటనే పన్నును రద్దు చేయ్యాలని పోస్ట్ కార్డులో తెలిపారు.

## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలి

**- మంత్రి కేటీఆర్ పిలుపుతో ప్రధాని మోదికి పోస్ట్ కార్డ్**
**- రాసిన చేనేత కార్మికురాలు జానకి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో 9వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు చేనేత కార్మికురాలు జానకి ప్రధానమంత్రి మోడీకి రాసిన పోస్ట్ కార్డ్‌ను చూపించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కళాకారులంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేదలు,బలహీన వర్గాల వారని,అలాంటి వారిని జీఎస్టీ పేరిట దోపిడీ చేయడం బాధాకరం అని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటిదాకా ఏ ప్రభుత్వం చేనేత ముడి సరుకులపై,చేనేత వస్త్రాలపై ఎలాంటి పన్ను విధించలేదని గుర్తు చేశారు.కానీ ఇప్పుడు మోదీ సారద్యంలోని కేంద్ర ప్రభుత్వం చేనేతకు వాడే ముడి సరుకులపై,చేనేత వస్త్రాలపై 5% జివిస్టీ విధించి,దాన్ని 12% కు పెంచాలనుకోవడం చేనేత కార్మికుల పాలిట శాపం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.నూలుపై సైతం సబ్సిడీ ఎత్తేయడం భాదాకరం అని అన్నారు.దేశంలోని కోట్లాది పేద చేనేత కార్మికుల జీవితాల కోసం, చేనేత ముడి సరకులపై,చేనేత వస్త్రాలపై జివిస్టీ ని వెంటనే రద్దు చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.మంత్రి కెటిఆర్ ఇచ్చిన పిలుపును అందుకొని చేనేతపై జివిస్టీని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి ఒక్కరూ ప్రధానికి పోస్ట్ కార్డ్ రాయాలని,చేనేత కార్మికులకు అండగా ఉండాలని ప్రజలను, నాయకులను కోరారు.

## పిట్టల బెడద అరికట్టుటకు పంట చేలో బతుకమ్మ చీరులు



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా పంపిణీ చేసిన బతుకమ్మ చీరలను పంట చేనులో పిట్టల బెడద తొలగించటానికి రైతులు వాడుతున్న దృశ్యం మంగళవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. చిగురుమామిడి మండలంలోని ఓ గ్రామంలో ఇలా బతుకమ్మ చీరలను పంట చేలకు అడ్డుగా పిట్టలు బెదిరి పోవటానికి ఉపయోగించడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేయడం విశేషం. పిట్టలు బెదిరి పోవటానికి బతుకమ్మ చీరలను వాడుకోవడం ఏంటని, చూసిన కొందరు ముక్కున వేలేసుకుంటున్నారు.

## నిరుపేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** నిరుపేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ 91,10,556, 27మందికి సీఎం రిలీఫ్ ఫండ్ 8,42,200 చెక్కులు సోమవారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014కు ముందు గత ప్రభుత్వాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినప్పుడు సంక్షేమ పథకాలు లేక ప్రజలందరి ఎంతో ఇబ్బంది పడ్డారు అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా అలుపెరుగక పనిచేస్తున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇన్ని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనూ లేవు అన్నాడు. అన్ని వర్గాల ప్రజలకు సహాయం అందించడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాను అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల పండగ ఉంటుందని సీఎం కేసీఆర్‌కు ప్రజల తరపున సంక్షేమ పథకాలు ఇస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్రంలో అసమర్థ పాలన

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అసమర్థ పాలనతో అప్పుల పాలు కావడమే కాకుండా,ఇచ్చిన హామీలు చర్చకు రాకుండా ఎన్నికలప్పుడు కొత్త



పథకాలను తెరపైకి తెస్తోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం ఎమ్మెల్సీ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు మద్యం విక్రయాలను ప్రోత్స హిస్తోందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఎక్సైజ్ ఆదాయం 8 వేల కోట్లు ఉండగా,ప్రస్తుతం 26 వేల కోట్లకు పెరిగిందని అధికారిక లెక్కలు చెబుతున్నాయని అన్నారు.బెల్ట్ షాపులు నిర్వాహణతో గీత కార్మికుల ఉపాధికి గండి కొడుతున్న ప్రభుత్వానికి గీతా కార్మికుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని జీవన్ రెడ్డి అన్నారు.బెల్ట్ షాపులు గ్రామాల్లో 24 గంటలు తెరిచి ఉండటంతో నిరుపేద వర్గాలు ఆర్థికంగా చితికిపో తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కెటిఆర్ గీతా కార్మికులకు గీతా బందు అంటూ కొత్త చర్చ తెరపైకి తీసుకు వస్తున్నారని ధ్వజమెత్తారు.గీతా కార్మికుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఊరూరా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను నిలిపివేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.కల్లు మండువ వద్ద పోలీసులు తనిఖీలు నిలిపివేయాలని అన్నారు.

**కాంగ్రెస్ పాలనలోనే కుల వృత్తులకు భరోసా**

ఊరూరా గీతా కార్మికులు, మత్స్యకారుల సొసైటీలు ఏర్పాటు చేసి కులవృత్తులకు కాంగ్రెస్ భరోసా కల్పించిందని అన్నారు. కులవృత్తులపై ఆంక్షలు తొలగించిందని, పటిష్టమైన చట్టాలను రూపొందించిదని గుర్తు చేశారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

**బీసి సబ్ ప్లాన్ ఏమైంది...?**

2018 ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని బీసి ప్రజాప్రతి నిధులతో రెండు రోజుల పాటు సమావేశం నిర్వహించి సబ్‌ప్లాన్ ఏర్పాటుకు సలహాలు, సూచనలు తీసుకున్నారు.బీసిలు ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధికోసం అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవసరమైన నిధులు కేటాయింపు కోసం బీసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గుర్తు చేశారు.నాలుగేళ్ళు గడుస్తున్న బీసి సబ్‌ప్లాన్ ఊసే లేదని విమర్శించారు.సిఎం కెసిఆర్ పాలనలో 15 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికి ఒక్క రూపాయి కూడా ఇచ్చిన దాఖాలా లేవని ఎద్దేవా చేశారు.హైదరాబాద్‌లో కుల సంఘాలకు భవన నిర్మాణాలు చేపడుతున్నామంటూ సిఎం కెసిఆర్ చెప్పుకుంటున్నారని,కుల సంఘాల భవన నిర్మాణాలను తాము స్వాగతిస్తున్నామని, వీటితో

**ఎన్నికలప్పుడే కొత్త పథకాలు గుర్తుకొస్తాయి**
**సిఎం కెసిఆర్ చెప్పేది ఒకటి చేసేది ఒకటి**
**నిరుపేద వర్గాలకు ప్రమాదభీమా వర్తింపజేయాలి**
**కాంగ్రెస్ పార్టీతోనే అన్ని రంగాల్లో రాష్ట్రం అభివద్ధి**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**

పాటు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

**నిరుపేద వర్గాల అందరికీ భీమా సౌకర్యం కల్పించాలి.**

రైతులకు రైతు భీమా కల్పించామని చెప్పు కుంటు న్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతు కూలీలకు సైతం భీమా సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.పథకాల పేరిట కులాలను విడదీస్తున్నారని ఆరోపించారు. కుల కల్పించాలని, సామాజిక న్యాయం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, నాయకులు గాజంగి నందయ్య, రాజేంధర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్,కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్య క్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి, కండ్లపల్లి దుర్గయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేహల్,జగదీశ్వర్,రాధా కిషన్ పాల్గొన్నారు.

## మంథని గోదావరి తీరంలో ఇసుక అమ్మకాలు..!

**- డబ్బా ఇసుక రూ.10లకు కొనుగోలు చేస్తున్న భక్తులు**

**మంథని - ప్రభాతవార్త**



దీపావళి పర్వదినం సందర్భంగా గ్రామాల్లో దాదాపు 80శాతం ప్రజలు కేదారేశ్వరస్వామి నోములు ఉండటంతో తప్పని సరిగా గోదావరి ఇసుక అవసరం ఉండటంతో కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా బ్యాక్‌వాటర్‌తో గోదావరి నదిలో ఏడాది పొడవున నీరు నిలిచి ఉండటంతో ఇసుక లభించటం కష్టం కాగా కొంత మంది జాలర్లు నీటి అడుగునుండి ఇసుక తీసుకవచ్చి దీపావళి పర్వదినం సందర్భంగా మంగళవారం ఇసుక విక్రయాలు చేస్తున్నారు. కేదారేశ్వర స్వామి వ్రతానికి గోదావరి ఇసుక తప్పనిసరి కావటంతో ప్రతి ఒక్కరు గోదారినది స్నానం ఆచరించి తీరంలో వి క్రయిస్తున్న ఇసుకను డబ్బాకు రూ,10 చొప్పున భక్తులు కొనుగోలు చేస్తున్నారు. గోదావరినదిలో ఉచితంగా దొరికే ఇసుకను సైతం భక్తుల మనోభావాలను రక్షించటానికై కొంతమంది జాలర్లు పడవలతో నీటిలోకి వెళి ఇసుకను తీసుకవచ్చి విక్రయిసస్తున్నారు. ఆలోచన రావటం పట్ల పలువురు భక్తులు వారిని అబినందిస్తున్నారు.

## వైభవంగా దీపావళి పండుగ వేడుకలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

దీపావళి పర్వదినాన్ని పురష్కరించుకుని సోమవారం దీపావళి వేడుకలను మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ కేంద్రంలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మండలాల్లో ప్రజలు, వర్తక వ్యాపారులు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజలు ఉదయం వేళల్లో స్నానమాచారించి కొత్త దుస్తులు ధరించి కుటుంబ సమేతంగా పలు ఆలయాలకు వెళ్ళి లక్ష్మిదేవికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా వర్తక, వ్యాపారులు తమ సంస్థలను రంగురంగుల విద్యుత్ దీపాలతో, మామిడాకులతో, తోరణాలతో అలంకరించుకుని సాయంత్రం వేళల్లో లక్ష్మిపూజలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మి పూజ మరుసటి రోజు ఖాతా పుస్తకాలను తెరవాల్సి ఉండగా సూర్యగ్రహణం కారణంగా మంగళవారం కాకుండా బుధవారం ఖాతాపుస్తకాలను తెరవనున్నట్లు వ్యాపార నిర్వహకులు తెలిపారు. మరికొందరు వ్యాపారులు సోమవారం సాయంత్రం పూట అమావాస్య ప్రవేశంతో లక్ష్మి పూజలను కూడా నిర్వహించలేదు. దీపావళి వేడుకలను పురష్కరించుకుని వ్యాపార, వాణిజ్య సంస్థలకు అలంకరించిన రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రముఖ కూడళ్ళు పండగ శోభను సంతరించుకున్నాయి. కాగా ఇళ్ళల్లో పిల్లలు, పెద్దలు కుటుంబ సమేతంగా టపాసులు కాల్చి దీపావళి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డిఎం

**మంథని - ప్రభాతవార్త**



మంథని ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రజలు, ప్రయాణికులు ఆర్టీసీ ఆభివృద్ధి కోసం అదేవిధంగా వారి సమస్యల కోసం నేడు బుధవారం డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు డిఎం శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాల్గొనే వారు 9959225923 నంబర్‌కు ఫోన్‌చేసి సమస్యలను తెలుపుతూ సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

## తపాలా భీమాతో కుటంబంకు భీమా ఇవ్వాలి

**రామగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



తపాలా భీమాతో కుటంబంకు భీమా ఇవ్వాలని, గ్రామంలోని ప్రతి ఒక్కరు రూ.399తో తపాలా భీమాను నమోదు చేయించుకోవాలని సర్పంచ్ దేవునూరి రజిత అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని రామయ్యపల్లి(బుధవారంపేట్) గ్రామంలో సర్పంచ్ దేవునూరి రజిత ఆధ్వర్యంలో తపాలీ భీమా నమోదు క్యాంపును గ్రామ పంచాయితీ కార్యలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ వారు పాల్గొన్ని రూ. 399, 299రూపాయలకే 18సంవత్స రాల వయస్సు నుంచి 65సంవత్స రాల వయస్సు వారు అర్హులని ప్రతి ఒక్కరు భీమాను నమోదు చేయించుకోవాలని సూచించారు. రూ. 399 భీమాతో రూ.10లక్షల భీమాతో పాటు తదితర ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. అనతరం గ్రామంలోని ప్రజలకు అకౌంట్లు ఓపెన్ చేసిన వారు పలువురికి తపాలా భీమాను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పోస్టల్ శాఖ సిబ్బందిలున్నారు.

## సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని మరింత బలపరిచేందుకు కారు గుర్తుకు ఓటు వేయండి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని మరింత బలప రిచేందుకు మును గోడు ఉప ఎన్నికల్లో తెరాసా అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి గెలి పించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రజలను కోరారు. మంగళవారం చుండూరు మండలం బంగారిగడ్డలో ఎమ్మెల్యే చందర్ ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే కోలాటం ఆడుతూ వారిని ఉత్సా హపరిచారు. గడపగడపకు వెళ్లి సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాసా పార్టీ విజయం ఖాయమని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌దే

**- నిరుపేద ఆడపిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి**

**- ఎమ్మెల్యే దాసరి**

**ఓదెల, ప్రభాత వార్త:**

పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి వరంగా మారిందని అలాగే పేద ప్రజల ఆరోగ్యానికి అండగా సిఎం కేసీఆర్ నిలిచాడని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలోని మల్లిఖార్జున ఫంక్షన్ హాల్‌లో 98 మంది లబ్ధిదారులకు 98,11,368 రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసి, పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలిచి సిఎం రిలీఫ్ ఫండ్ కింద 29 మంది లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ ద్వారా



891500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి మాట్లాడుతూ... డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తి కాగానే నిరుపేదలైన అర్హుల పేర్లు తయారు చేసి ఎవరి ప్రమేయం లేకుండా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా తీసి అందులో వచ్చిన వారికి డబుల్ బెడ్ రూంలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖాళీ స్థలం ఉన్న వారికి మూడు లక్షల రూపాయలతో ఇండ్లు మంజూరు చేస్తామని, రైతు రుణమాఫీ 50వేల లోపు మాఫీ అయిందని, ఒక లక్ష రూపాయల వరకు సిఎం కేసీఆర్ రుణమాఫీ చేస్తారని, టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని ప్రజలకు అందిస్తున్నారు.ఉండాలని, మడక నుండి గుంపుల వరకు రోడ్డు పనులను తొందరలోనే ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, జడ్‌పిటిసి గంట రాములు, తహశీల్దార్ కె. రమేష్ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, రైతు బంధు మండల అధ్యక్షులు కావేటి రాజు, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌లు, ఉప సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, నాయకులు డాక్టర్ సతీష్, బోడకుంట నరేష్, సాతూరి రాజేశం, వెంకటస్వామి, సదానందం, లక్ష్మణ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కొనలేకనే ఎమ్మెల్యే కోరుకంటిపై దుష్ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాజకీయంగా ఎదుర్కొనలేకనే రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని రామగుండం 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ అన్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై ప్రముఖ ఛానల్ల లోగోలను మార్ఫింగ్ చేసిసోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో రెండో సిఐ ప్రసాద్ రావుకు మంగళవారం ఆయన ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై అనుచితమైన వ్యాఖ్యలతో సామాజికమ ఆధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టడం అశాంతికి గురి చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే సదరు న్యూస్ ఛానల్ యాజమాన్యాలు కూడా తమ ప్రమేయం లేదని, లోగోను మార్ఫింగ్ చేసి ఎవరో కావాలనే తప్పుడు వీడియోలను సృష్టించార పేర్కొంటూ యాజమాన్యాలు సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోఆలని పోలీసు శాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. ఎమ్మెల్యే చందర్‌పై రాజకీయ దురుద్దేశ్యంతో మార్ఫింగ్ చేసిన వీడియోలు పోస్టింగ్ చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని హెచ్చ

## అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రభావిత గ్రామాల ప్రజల పిల్లలకు, నిరుద్యోగ యువతీ, యువకులకు ఎస్ఐ, కానిస్టేబుల్‌లో వ్రాత పరీక్ష క్వాలిఫై అయిన వారిక శారీర దారుఢ్యంలో ఉచిత శిక్షణ తరగతులను జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో తగు తర్ఫీదు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31లోగా దరఖాస్తులు ఫారంలు ఆర్జీ 1జిఎం కార్యాలయంలోని సింగరేణి సేవా సమితి కార్యాలయంలో సంప్రదించితగు వివరాలు, దరఖాస్తు ఫారాలు తీసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని ఆయన సూచించారు.

## బాధిత కుటుంబాలకుజడ్పి చైర్మన్‌పరామర్శ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలోని నాగారం గ్రామంలో పొనగంటి బుచ్చయ్య ఇటీవల మరణించగా సోమవారం వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించి మృతుని చిత్ర పటానికిపూలమాలలు వేసి నివాళి అర్పించారు. బుచ్చయ్య మృతి పట వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే లింగాల గ్రామంల బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెరాసా అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఇంతియాజ్, మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, సర్పంచ్‌లు కొమురమ్మ, కొండ వెంకటేష్, నాయకులు రాచకొండ రవి, కొమురయ్య, తెరాసా మండల పార్టీ యూత్ అధ్యక్షులు అనిల్ గౌడ్ట సంపత్ తదితరులున్నారు.

## తెరాసాలో పలువురి చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన జడ్పి చైర్మన్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఇతర పార్టీ నాయకులు, వార్డు మెంబర్ రేవెల్లి శారద రమేష్, రేవెల్లి జంపయ్య, చిప్పకుర్తి నరేష్ సుమారు 50 మంది మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో తెరాసా తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా మంగళవారం వారికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ తెరాసా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు., ఈ కార్యక్రమంలో మండల తెరాసా అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఎండి.ఇంతియాజ్, సర్పంచ్‌లు ఈటవేన కొంరమ్మ, కొండ వెంకటేష్, మండల యూత్ అధ్యక్షులు అనిల్ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ బాద్రపు మల్లేష్, ఇటవేనకొమురయ్య, నడిగొట్టు సంపత్, గుడిసెల సంపత్, పెండ్లి నారాయణ, గుర్రం శంకర్, డీలర్ రవి తదితరులున్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అబ్బాడి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు సర్పంచ్ మాట్ల మధు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట ్ల మధు, ప్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ కొమ్మిటి రాజిరెడ్డి, ఉపసర్పంచ్ నర్రా సతీష్‌రెడ్డి, వార్డు మెంబర్ ్ల గుంటి రమేష్, కొత్తపెల్లి శ్రీనివాస్, కందుకూరి గణేష్, నాయకులు పూసపెల్లి రామచంద్రం, షరీఫ్, బొలుగం శ్రీనివాస్, గొట్టం రంగారెడ్డి, కందుకూరి పర్శరాములు, పంది యాదయ్య, ఆఫ్రోజ్, వినోద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిరసన

ధర్మపురి, ప్రభాతవార్త :



చేనేత వస్త్రాలపై జీఎస్టీని తొలగించాలని స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రధానమంత్రికి పోస్టుకార్డు పంపుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ చేనేత వస్త్రాలపై ప్రభుత్వం జీఎస్టీ విధించడంతో చేనేత వ్యవస్థ తీవ్ర ఇబ్బందుల్లో ఉందని, చేనేత కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ వెంకటేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు నక్క రాజేందర్, ప్రధాన కార్యదర్శి కొంక వరప్రసాద్, ఉపాధ్యక్షుడు వేముల నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

### పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ

వేములవాడరూరల్, ప్రభాతవార్త :



వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్స వాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు కూడా పోలీసుల త్యాగాలను స్మరిస్తున్నారని, ర్యాలీలో గ్రామ ప్రజలు, యువత ప్రజాప్రతినిధులు ఉత్సా హంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ నెల 27వ తేదీన నిర్వహించే రక్తదాన శిబిరంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెక్కపల్లి గ్రామ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, పోలీసు సిబ్బంది రాజశేఖర్, శ్రీనివాస్, నాగరాజు, గ్రామ ప్రజలు, గ్రామ యువత, యువ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చందుర్తిలో ఆకట్టుకున్న కళా ప్రదర్శన

చందుర్తి, ప్రభాతవార్త :



దీపావళి పండుగను పురస్కరించుకుని చందుర్తి మండల కేంద్రంలో మండల సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాకారులు యక్షానం, ఒగ్గు కథ, ప్రాచీన కథలను ప్రదర్శించారు. కళాకారుల మండల అధ్యక్షులు లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి పుల్కం లచ్చయ్యలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని కళాకారులకు ప్రభుత్వం పెన్షన్ అందించాలన్నారు. ప్రాచీన కళలను రక్షించాలన్నారు. సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, పులి సత్యంగౌడ్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మూసివేత

ధర్మపురి, ప్రభాతవార్త :



సూర్యగ్రహణం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మంగళవారం ఉదయం మూసివేశారు. అంతకు ముందు స్వామివారలకు అభిషేకం, హారతి, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించి ఉదయం 6 గంటలకు ప్రధాన ద్వారాన్ని మూసివేశారు. అలాగే బుధవారం ఉదయం 6 గంటలకు తెరిచిన అనంతరం సంప్రోక్షణ పూజలు, అభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులు దర్శించుకోవచ్చుని దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెంది నాగేల్లి దేవయ్య అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబానికి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పిట్టల భూమేష్ మంగళవారం 50 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే గ్రామ యువకులు బాధిత కుటుంబానికి రూ. 6 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు.

# ప్రజానీకం సమస్యలు వారి కర్మకే వదిలేయాలా...?

**- ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహం**



మల్యాల, ప్రభాత వార్త:

ప్రజానీకానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించకుండా, రోడ్ల మరమ్మత్తు లేక ప్రాణాలు పోయిన ప్రకృతి వైపరీత్యాలతో చెరువులు, కుంటలు మునిగి పంటలతో రైతులు నష్టపోయినా అది వారి కర్మకే వదిలేయాలా..? వారిని కనీసం పట్టించుకోరా...!! అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజారామ్‌పల్లి నుండి రాయపట్నం వరకు రాష్ట్ర రహదారిపై ఏర్పడిన గుంతలను మరమ్మత్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ధర్నా చేపట్టబోతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పి చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని మల్యాల పోలీస్ స్టేషన్‌కి తరలించగా, విషయం తెలిసిన వెంటనే పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మల్యాల స్టేషన్‌కు వచ్చి లక్ష్మణ్ కుమార్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.... రాజారామ్ పల్లి హైవేపై ప్రమాదంలో మృతుల కుటుంబాలకు 10 లక్షల చొప్పున నష్ట పరిహారం అందివ్వాలని, రోడ్డు బాగు చేయాలని, శిధిలమైన రోడ్లు, చెరువులు, కుంటలను బాగు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత నాలుగేళ్ళలో ఎన్నడు లేనంత వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిన్నాయని కనీసం వాటి మరమ్మత్తులు లేదని, రైతులు కూడా ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయారని, పంటల భీమా అడ్రస్ లేదని, కనీసం నష్టపోయిన పంటలకు ఇంత వరకు అసెస్మెంట్ కూడా చేయలేదని ఆయన విమర్శించారు. సమస్యలను పట్టించుకోకుండా వాటి పరిష్కారం కోసం బాధితుల తరపున న్యాయం కోసం తమ పార్టీ పోరాడుతుంటే ప్రభుత్వం, పోలీసులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల మాజీ పార్టీ అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటిసి దారం ఆదిరెడ్డితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పశువులకు లంపి స్కిన్ వ్యాధీ సోకకుండా వ్యాక్సీన్ వేయించాలి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్ ఆధ్వర్యంలో ఓదెల వెటర్నరీ వైధ్యాధికారి డాక్టర్ కుమారస్వామి పశువులకు లంపి స్కిన్ వ్యాధీ సోకకుండా ముందస్తుగా వ్యాక్సీన్ వేశారు. డాక్టర్ కుమార స్వామి మాట్లాడుతూ... పశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, లంపి వ్యాధీ లక్షణాలు కనబడితే వెంటనే తెలుపాలని, దేశవ్యాప్తంగా పశువులకు చర్మ సంబంధిత లంపి వ్యాధీ విపరీతంగా ప్రబలుతుందని, వ్యాధీ లక్షణాలు చర్మంపై దద్దుర్లు వచ్చి పశువులకు జ్వరం వస్తుందని, పశువులు నీరసంగా ఉంటాయని, అలాంటి వ్యాధిని తట్టుకోవడానికి వ్యాక్సీన్ ప్రతి ఒక్క పశువుకు తప్పకుండా వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ప్రవీణ్, కందుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ఉద్యమ కారుడికి మార్కెట్ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలి

**- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అంకూస్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ ఉద్యమకారులకే జమ్మికుంట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు మహమ్మద్ అంకూస్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లిలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుడు, ప్రముఖ విద్యావేత్త, మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ... 2001 సంవత్సరం నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాకు రాబోవు జమ్మికుంట మార్కెట్ కమిటిలో వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని కోరుతూ, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ని విలేకరుల సమావేశంలో వేడుకున్నారు. తాము నిజాయితీతో ఉద్యమంలో పాల్గొన్నామని మేము ఓ ఒక్క నాయకునికి చెంచాగిరి చేయకుండా మా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మేము పోరాటం చేశామని, తెలంగాణ సాధించుకున్న తర్వాత రెండు సార్లు ప్రభుత్వ ఏర్పాటులో మా వంతు ప్రయత్నం చేశామని, ఇప్పుడు మాకు నామినేటెడ్ అవకాశాలు కల్పించాలని ఇటు ఉద్యమకారునిగా, వెనుకబడిన దూదేకుల సంఘం నాయకునిగా ప్రముఖ విద్యావేత్తగా ఏదో ఒక అంశాన్ని దృష్టిలో పెట్టుకుని మార్కెట్ వైస్ చైర్మన్ అవకాశం కల్పించాలని వేడుకున్నారు. వెనుకబడిన సామాజిక వర్గాలకి గుర్తింపు ఇచ్చినట్లయితే రేపు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో నిజాయితీతో పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు మహమ్మద్ అబ్బాస్, దూదేకుల సంఘం జమ్మికుంట మండల అధ్యక్షులు బందే అలీ, ఇల్లందకుంట మండల అధ్యక్షులు అక్బర్ భాషా, హుజురాబాద్ మండల అధ్యక్షులు అక్బర్, నాయకులు పల్లవేని రాజు, కట్కోజుల వెంకట్రాజం, తిప్పరబోయిన శ్రీకాంత్, కుద్దూస్, మాచనపల్లి మసీద్‌కమిటి అధ్యక్షులు రఫీ, మడిపల్లి మసీద్ కమిటి అధ్యక్షులు రహమాన్, బాబుమియా, యూత్ నాయకులు ఫయాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య గ్రహణం ప్రభావంతో ఇండ్లకే పరిమితమైన ప్రజలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



మంగళవారం సూర్య గ్రహణం ప్రభావంతో ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. రోడ్లన్ని బోసిపోయాయి. వేద పండితుల సూచనల మేరకు ఇండ్లలోనే ఉండి ఆహార నియమాలు పాటించారు. కొంత మంది సూర్యగ్రహణం వీక్షించాలనే కుతూహలంతో బ్లాక్ ఫిల్మ్‌లతో వీక్షించగా చాలా మంది సూర్య గ్రహణాన్ని వీక్షించవద్దని ఇండ్లలోనే ఉండి వీక్షించలేదు. సూర్య గ్రహణం అనంతరం ప్రజలు ఇళ్ళను శుభ్రం చేసి సంప్రోక్షణ చేశారు.

# ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్న వారే నిజమైన ఆప్తులు

**- మార్కెట్ గుమాస్తాకు ఆర్థిక సహాయం**

**- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య**

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఆపదలో ఉన్నప్పుడు ఆ వ్యక్తిని ఆదుకున్న వారే నిజమైన ఆప్తులని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య అన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో గుమాస్తాగా పనిచేస్తున్న చొక్కారపు కొండయ్య అనే గుమాస్తా కుమారుడు చొక్కారపు శ్యాంసుందర్ (14) ఇటీవల క్యాన్సర్ వ్యాధీతో మృతి చెందగా గుమస్తా కుటుంబానికి తోటి గుమస్తాలు ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. చొక్కారపు కొండయ్య నిరుపేద కుటుంబానికి చెందినవాడు కావడంతో తోటి గుమస్తాలు అందరూ కలిసి 42వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గుమస్తాల సంఘం గౌరవ అధ్యక్షులు జమ్మికుంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య చేతుల మీదుగా చొక్కారపు కొండయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ... ఒక గుమస్తాకు ఆపద వస్తే మిగతా గుమస్తాలు స్పందించిన తీరుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కష్టాలలో ఉన్నప్పుడు ఆదుకునే వాడే నిజమైన ఆప్తులు అని ఆయన ఈ సందర్భంగా గుమస్తాలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జమ్మికుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, తనుగుల సర్పంచ్ వసంత రామస్వామి పాల్గొనగా గుమస్తా సంఘం అధ్యక్షులు పోశాల వెంకన్న, కోశాధికారి వీర్ల రమేష్, కందికట్ల సత్యనారాయణ, ఆళ్ళపల్లి ప్రవీణ్, ఉపాధ్యక్షులు ఎన్. కుమార్, గుర్రపు నవీన్, ప్రధాన కార్యదర్శి దూకిరే మోహన్, అలాగే సలహాదారులు కొడాలి కుమారాస్వామి, పాషా, చంద్రమోహన్, వీరేందర్, వెంకన్న, దేవదాస్, వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో విద్యుత్ ఉద్యోగి మృతి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కొర్కల్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఉద్యోగిగా పనిచేస్తున్న బొల్లాపల్లి రాఘవులు (54) అనే కార్మికుడు గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. విధి నిర్వాహణలో భాగంగా డ్యూటికి వెళ్తుండగా కోర్కల్ సబ్ స్టేషన్ సమీపంలో గుండెపోటు రావడంతో తీవ్ర అస్వస్థతకు లోనై అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె కలదు. మరణ వార్త సమాచారం అందుకున్న విద్యుత్ ఏఈ సత్యనారాయణ రెడ్డి, ఎంపిటిసి రాధారపు రాంచందర్, సర్పంచ్ అనూష సతీష్ గౌడ్, తోటి ఉద్యోగులు మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా ఏఈ దహన సంస్కార ఖర్చులకు 20వేలు అందజేశారు.

# మనస్థపంతో ఉరివేసుకొని వ్యక్తి మృతి

**ఆరుగురు పై కేసు నమోదు**

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన వెలిచాల బుచ్చారావు 43 అనేది వ్యక్తి ఆదివారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతుడు ఇటికబట్టిల వ్యాపారం చేస్తుండే వాడని ఇటుక బట్టీల వ్యాపారంలో నష్టాలు రావడంతో ఇప్పుడు ఖాళీ గానే ఉంటున్నాడు. ఇటుక బట్టీలకు వునుక సప్లై చేసిన గర్రెపల్లి శివసాయి రైస్ మిల్లు యజమానులు చనుబాల తిరుపతి సంతోష్‌లు తమ ట్రాక్టర్లు చెప్పకుండా తీసుకొనిపోయి వాళ్ళ రైస్ మిల్లులో పెట్టుకున్నారు. నా భర్త ట్రాక్టర్‌ను నాకు ఇవ్వమని అడగగా మేము ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని దృష్టిగా మాట్లాడడంతో ఇంటికి వచ్చి పురుగుల మందు సేవించాడు. గమనించిన మేము కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకున్నాడు. శనివారం తన భర్త బైకులు కూడా వాళ్ళు తీసుకుపోవడంతో జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసిన ఎస్ఐ చెప్పిన బైకులు ఇవ్వలేదు. నా భర్త అన్న అయిన వెలిచాల లింగారావు జమ్మికుంట దగ్గర ఉన్న



నగరంలో మాకు పొత్తులో ఉన్న భూమిని తెలియకుండా అమ్ముకొనడంతో ఇటు అప్పులు అటు సొంత వాళ్లే మోసం చేయడంతో మనస్థాపానికి గురై ఆదివారం ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య కరుణ ఫిర్యాదు మేరకు గర్రెపల్లి శివసాయి,మిల్లు చనుబాల అంజయ్య, తిరుపతి, సంతోష్,బెలిచాల రంగారావు,రమలు నాభర్తను వేధించడం వల్లే ఉరి వేసుకొని చనిపోయినట్లు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.





# రహదారి కష్టాలు తీరేదెన్నడు..?

## ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, ప్రజలు - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ప్రభుత్వాలు, పాలకులు మారినా మండలం స్థితిగతులు మారడం లేదు. ఒక గ్రామమైనా.. మండలమైనా.. అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం బాగుండాలి. కానీ నేటికి మారమూల గ్రామాలకు రోడ్డు నిర్మాణం కళగానే మిగిలిపోయింది. ఫలితంగా మండలంలోని పలు గ్రామాల్లో రహదారులు సరిగా లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. అలాగే బస్టాండ్ ప్రాంగణం సైతం లేక పోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్‌స్టాప్ ఆవరణలో సీసీ ఫ్లోరింగ్ లేకపోవడంతో చినుకుపడితే చాలు చిత్తడిమయంగా మారుతోంది. మండల కేంద్రం నుంచి వేరే గ్రామానికి వెళ్లాలంటే బస్టాండ్ నుంచి వెళ్లాలి, ఆ ఏరియాలో బీటీ రోడ్ లేక పోవడంతో ఆటోలు, వాహనాలు వెళ్లడంతో దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము ధూళితో కిరాణా షాపుల్లో రోడ్డు పక్కనే ఉన్న బేకరీ, హోటళ్ల, మెడికల్‌లో, బట్టల షాపుల్లో యాజమానులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా అనారోగ్యం బారినపడే అవకాశాలు ఉన్నాయి. ఆదిలాబాద్ నుంచి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వరకు రోడ్డు బాగున్నా.. మండల కేంద్రంలో బస్టాండ్ ఏరియా నుంచి తలమడుగు గ్రామం దాటే వరకు దారుణమైన గుంతలతో కూడిన రహదారి నెలకొంది. ఆ రహదారి వల్ల మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకోవడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులు వస్తూ ఉంటారు. పాఠశాలకు సెలవు అయ్యాక వారి గ్రామాలకు వెళ్లాలంటే బస్సు వచ్చే వరకు బస్టాండ్ ఏరియాలోని చుట్టు పక్కల షాపుల పక్కన నిల్చోని వేచి ఉండాలి.

అలాగే సమీపంలోని డ్రైనేజీ కూడా అంతంత మాత్రంగానే ఉండడంతో మురుగునీరు నిలిచి అందులో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో వచ్చే దుర్వాసనతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 400 మీటర్ల రోడ్డు మూడు, నాలుగు నెలల కిందటే మంజూరైందని, కానీ ఇప్పటివరకు రోడ్డును ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని ప్రజల ఇబ్బందులు తీరుస్తారో లేదో చూడాల్సిందే.

### రోడ్డు లేక ఇబ్బందులు



**- నేతుల గంగన్న, సామాజిక కార్యకర్త, తలమడుగు**

మండల కేంద్రంలో రోడ్డు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. షాపుల్లో ఉండాలంటే భయంతో ఉంటున్నాం. పక్క నుంచి పోయే వాహనాల వల్ల వచ్చే దుమ్ముతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. చాలా మంది కస్టమర్లు కూడా షాపుల్లోకి రావడానికి ఇష్టపడడం లేదు. బస్టాండ్ ఏరియాలో ప్రజలు ఎక్కువ తిరుగుతుంటారు. అక్కడ బీటీ రోడ్డు సరిగా లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ ఏరియా గుంతలు ఉండడంతో ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు.

### త్వరలోనే పనులు ప్రారంభిస్తాం



**- అరవింద్, ఆర్అండ్‌బీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి**

తలమడుగు మండల కేంద్రంలోని 400మీటర్ల బీటీ రోడ్డు పూర్తికాలేదు. తాంసి మండల కేంద్రంలో మధ్యలో 700 మీటర్లు బీటీ రోడ్డు కోసం కొన్ని రోజుల కిందట రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో రూ.98లక్షల నిధులతో 1100 మీటరలన రోడ్డు మంజూరైంది. నెల రోజుల కింద ట అగ్రిమెంట్ కూడా పూర్తయింది. కానీ వర్షాల కారణంగా మధ్యలో నిలిచిపోతుందని పనులు ప్రారంభించ లేదు. నవంబర్ నెలలో పనులను ప్రారంభిస్తాం.






## ఫొటో స్టూడియో ప్రారంభం

**ఆదిలాబాద్,ప్రభాతవార్త**

తలమడుగు మండల కేంద్రంలో దీపావళి పండుగ రోజు నూతనంగా ఏర్పాటు చేసిన అరవింద్ ఫొటో స్టూడియోను తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ముఖ్య అతిథి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, స్థానిక ఎంపీటీసీ ఎలుగు చంటి, రైతుబంధు అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నిత్యడి గంగాధర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రఫిక్ మాదిగ, సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ప్రేమేందర్, వెంకన్న యాదవ్, ప్రకాష్‌రావు, నర్సిములు, గంగన్న, చంద్రశేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**సిరికొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన అలకుంటా భీమవ్వకు చెందిన ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. వెంటనే స్థానికులు, కుటుంబీకులు గమనించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఇల్లు దగ్ధమైంది. దీంతో రూ.20వేల ఆస్తి నష్టం సంభవించినట్లు కుటుంబీకులు తెలిపారు.

## పాఠశాలను సందర్శించిన అధికారులు

**తలమడుగు, ప్రభాతవార్త**

మండలంలోని కజ్జర్ల గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను మంగళవారం అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషా, జిల్లా విద్యాధికారి ప్రణీత సందర్శించారు. విద్యార్థులకు రానున్న పదో తరగతిపరీక్షల గురించి వివరించారు. విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం దగ్గరుండి సందర్శించారు. పిల్లలకు ప్రతి రోజు మంచి ఆహారాన్ని అందించాలని కోరారు. సెక్టోరియల్ అధికారి నర్సయ్య సుజాతఖాన్, ప్రధానోధ్యాయులు పద్మజ, సీసీ రాజేశ్వర్. రమాకాంత్, ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

## రాయిగూడలో దండారి చెక్కులు పంపిణీ

**సిరికొండ, ప్రభాతవార్త**

మండలంలోని రాయిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన గుస్సాడీల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా దండారి బృందానికి 10వేలు రూపాయల చెక్కును ఐటీడీఏ చైర్మన్ కనక లక్కేరావు, మండల ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు, సర్పంచ్ జుగ్నక లక్ష్మీకృష్ణల చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావ్ మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు ఆదివాసుల ఆధ్వర్యంలో గుస్సాడీ సామాగ్రికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుస్సాడీలతో కలిసి నృత్యాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు, సర్పంచ్ జుగ్నక లక్ష్మి, కృష్ణ, గ్రామపటేల్, దేవరి, మహాజన్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్‌కేఆర్ ఆసుపత్రిలో మంగళవారం ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 21 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో ముగ్గురికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని వారికి విడతల వారిగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని కంటి శుక్లాలు ఉన్నవారు కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

# ఉపాధి కోసం వెళ్లి..
# విగతజీవిగా వచ్చి..

**✷ సౌదీఅరేబియాలో పెంబి మండల వాసి మృతి ✷ 19 రోజుల తర్వాత స్వగ్రామం చేరిన మృతదేహం**
**✷ అనాథలుగా మారిన కుటుంబ సభ్యులు**





పెంబి,ప్రభాతవార్త

అది ఒక నిరుపేద కుటుంబం.. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి.. అప్పులు తీర్చేందుకై గల్ఫ్ దేశమైన సౌదికి వెళ్లి గుండెపోటుతో మరణించాడు ఆ యువకుడు. వివరాల్లోకి వెళితే... నిర్మల్ జిల్లా పెంబి మండలం గుమ్మెన ఎంగ్లాపూర్ గ్రామానికి చెందిన దాసర్ల సంతోష్ (39) అలియాస్ దండ్ల రమేష్ బ్రతుకు దెరువు కోసం ఉపాధికై హౌజ్ డ్రైవర్‌గా పనిచేయుటకు నాలుగు నెలల క్రితం సౌదీకి వెళ్లాడు. అక్టోబర్ 6వ తేదిన గుండెపోటుతో అక్కడ మృతిచెందాడు.

**ఎమ్మెల్యే రేఖానాయక్ కృతితో స్వగ్రామం చేరిన మృతదేహం..**

సౌదీలో ఉన్న మృతదేహాన్ని తెప్పించుటకు స్థానిక నాయకుడు పుప్పాల శంకర్ ద్వారా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రేఖానాయక్‌ను కోరినారు. స్పందించిన ఎమ్మెల్యే గల్ఫ్ జేఏసి ఉపాధ్యాక్షుడు గంగుల మురళీధర్‌రెడ్డి ద్వారా మృతదేహాన్ని రప్పించగలిగారు. అయితే మృతదేహం ఏర్‌పోర్ట్ నుండి ఇంటికి చేరుటకు తెలంగాణ ప్రభుత్వం తరపున అధికారి చిట్టిబాబు ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించారు.

**పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబం..**

అప్పులు తీరుస్తానని వెళ్లి మృత్యువు ఒడికి చేరిన రమేష్ మృతితో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. మృతుడు రమేష్‌కి భార్య వందన , కుమారుడు రిషి, తల్లి లక్ష్మి ఉండగా భార్య గర్భిణిగా ఉంది. మృతదేహం గ్రామానికి చేరుకోగానే కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

**ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు..**

అసలే నిరుపేద కుటుంబం. పనిచేసి పోషించే రమేష్ మృతితో కుటుంబ సభ్యులు ఆధారాన్ని కోల్పోయారు. వారికి పెద్ద మొత్తంలో అప్పులు ఉండడంతో ప్రభుత్వం ఆదుకోవాలని, దాతలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



దాసర్ల సంతోష్ కుంటుం సభ్యులు

# వైఎస్ షర్మిలకు ఘనస్వాగతం

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండలంలోని కనకాపూర్ గ్రామంలో వైఎస్ షర్మిల గారికి కనకాపూర్ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల మాట్లాడుతూ కేసిఆర్ ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదని హామీలను ఇవ్వడంలో ఆయన దిట్ట అని తెలంగాణలో మాట మీద నిలబడే నాయకత్వం లేదని ఓట్ల కోసమే హామీలు ఇవ్వడం తర్వాత వాటిని అమలు చేయడం లేదని ఇప్పుడు దళిత బంధు అంటున్నాడని, రేపు గిరిజన బంధు ఆ తర్వాత బీసి బంధు, ఓసి బంధు అంటాడని ఎద్దేవ చేశారు. ఉద్యమకారుడు కదా అని పాలన చేతిలో పెడితే రాష్ట్రాన్ని అప్పులకు అప్పచేశారని 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని నాలుగు లక్ష కోట్ల అప్పుల కప్పు చేశారని అన్నారు. సంక్షేమ పథకాలను పర్తిగా నిర్వీర్యం చేస్తున్నాడని అప్పులు తెచ్చి కాలేశ్వరం ప్రాజెక్టు రూపంలో కేసిఆర్ తినేశాడని బంగారు తెలంగాణ ప్రజలకు కాదు కేసిఆర్ కుటుంబానికి అయిదని రాష్ట్రంలో ప్రశ్నించే పరిస్థితులు లేవని బీజేపి ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ప్రక్షాళన నిలబడేందుకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ పెట్టా ప్రతీ పథకాన్ని అమలు చేసి చూపిస్తానని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ , ఆరోగ్య శ్రీ పథకాలు మళ్లీ బ్రహ్మాండంగా అమలు చేస్తానని ఇంట్లో ఎంత మంది వృద్ధులు ఉంటే అందరికి మూడు వేల తక్కువ కాకుండా పెన్షన్ ఇస్తామని ప్రతీ పేద కుటుంబానికి మహిళ పేరు మీద పక్కా ఇళ్లు కట్టిస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ వార్త



## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన అడెల్లి శ్రీ మహాపోచమ్మ గంగనీళ్ల జాతరలో పలువురు భక్తులు తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి విచారణ చేపట్టి మొబైల్‌ఫోన్ లొకేషన్ ఆధారంగా ట్రేస్‌చేసి దాదాపు ఐదు మొబైల్‌ఫోన్‌లను మంగళవారం రోజు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి బాధితులకు అందజేశారు. దీంతో వారు ఎస్సైకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముదిరాజ్ యూత్ కమిటి ఎన్నిక

పెంబి,ప్రభాతవార్త

పెంబి మండలంలోని మందపల్లి గ్రామంలో ముదిరాజ్ యూత్ గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొజ్జ నరేష్, ఉపాధ్యాక్షులుగా బొజ్జ శ్రీకాంత్, ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా బొజ్జ ముత్యం, ప్రచార కార్యదర్శిగా గుండవేని ప్రవీణ్, క్యాషియర్‌గా బొజ్జ శేఖర్, సలహాదారులుగా అనిల్, శంకర్,భీమేష్,కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. ఎన్నికైన యూత్ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెండల నరేష్, బొజ్జ వెంకటేష్, రవీందర్, వంశీ, శంకర్, కిరణ్, శంకర్,రాము, తదితరులు పాల్గొన్నారు.



## బాల గ్రామసభలో శిశుమందిర్ విద్యార్థులు

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ముథోల్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన బాల గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముథోల్ గ్రామ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఇంచార్జి ఈఓ అనూష, విద్యార్థులకు గ్రామ పంచాయతీ నిధుల గురించి వివరించారు. విద్యార్థులు వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సారధి రాజు, అచార్యులు నాగేందర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త

## రెగ్యులరైజేషన్ చట్టాల్ని

# ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాలు

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఐటీయూసీ బెల్లంపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్‌లో ఈ నెల 28న జరిగే ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చినా ఈ ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోస్తున్నాయి. 12 నెలలు నిరంతరం పనిచేసే సంస్థలు వాటిలో పనిచేసే కార్మికుల్ని పర్మెంటు చేయాలని రెగ్యులరైజేషన్ చట్టం 1970 ప్రకారం పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలి. కాంట్రాక్ట్ కార్మికులకు లీవులు సౌకర్యాలు కల్పించాలని చట్టం చెబుతున్న కార్మికుల్ని ఈ ప్రభుత్వాలు దారుణంగా మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, ఏఐటీయూసీ బెల్లంపల్లి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు ఎల్తూరి శంకర్, రంగ ప్రశాంత్, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి చేర్ల అనిల్ ఆసుపత్రి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






## మందమర్రి సింగరేణి మైదానంలో వర్క్ పీపుల్స్ గేమ్ అండ్ స్పోర్ట్స్ నిర్వహణ

మందమర్రి టౌన్, ప్రభాతవార్త :

మందమర్రి ఏరియా సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో మంగళవారం రోజున వర్క్ పీపుల్స్ గేమ్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నియర్ బై ఏరియా ఫుట్‌బాల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్ఓ టు జీఎం కృష్ణారావు మరియు హెచ్ఓడి పర్సనల్ ఎస్. శ్యాంసుందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని కంపెనీ లెవెల్ మరియు కోల్ ఇండియా స్థాయి పోటీలో పాల్గొని మన సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం వారు ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో మందమర్రి 4-0 గోల్స్ తేడాతో బెల్లంపల్లిపై విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో టిబిజికేస్ బెల్లంపల్లి రీజన్ నాయకుడు ఒ. రాజశేఖర్, ఏఐటీయూసీ నాయకుడు పిల్లి వెంకటేశ్వర్లు, క్రీడల అధికారి ఆసిఫ్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ చిన్నయ్య, జనరల్ కెప్టెన్ ఓంనారాయణ, బెల్లంపల్లి స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జిపి. చంద్రకుమార్, గ్రౌండ్ ఇంచార్జ నస్పూర్ తిరుపతి మరియు యూనియన్ల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు





ముథోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముథోల్‌తో ఆపటు వివిధ గ్రామాల్లో దీపావళి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగ ముందు రోజు లక్ష్మిపూజ నర్వహించుకోవడం ఆనవాయితిగా వస్తుంది. అయితే సూర్యగ్రహణం రావడంతో దీపావళి, లక్ష్మిపూజ పండుగను ఒకేరోజు జరుపుకున్నారు. వ్యాపారస్థులు తమ తమ దుకాణాలను రంగు రంగుల విద్యుత్ దీపాలు, బంతి పువ్వుల తోరణాలు, అరటి ఆకులతో ప్రత్యేకంగా అలంకరించి లక్ష్మిపదవికి వేద పండితుల చేత పూజలు నిర్వహించారు. అష్టైశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్దించాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రజలు సైతం తమ తమ ఇళ్ల ముందు ప్రమిదలు వెలిగించి అలంకరించారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా దీపావళి పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. టపాసులు కాల్చి మిఠాయిలు పంచి సంబురాలను వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా దీపావళి పండుగ సందడి కనిపించింది. వివిధ ప్రాంతాల్లో ఉండే ఉద్యోగస్తులు, ప్రముఖులు తమ తమ గ్రామాలకు చేరుకొని దీపావళి పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ముథోల్ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి, ఎంపిపి ఆయేషా అఫ్రోజ్‌ఖాన్, స్థానిక సర్పంచ్ వెంటాపూర్ రాజేందర్, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మందమర్రిలో పేకాట రాయుళ్ళ పట్టివేత

మందమర్రి టౌన్, ప్రభాతవార్త :

మందమర్రిలో సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మందమర్రి సింగరేణి సబ్‌స్టేషన్ వెనుకవైపు గల అటవీ ప్రాంతంలో కొంతమంది పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్ళి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి వద్ద నుండి 8860 రూపాయలు స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ విధంగా అసాంఘీక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే ఉపేక్షించచేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.



# ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి సేవా భోజన్..

**- గర్భిణులకు, బాలింతలకు, రోగులకు అన్నదానం - బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం రోజున బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి సేవా భోజన్ నిర్వహించారు. సింగరేణి ఏరియా బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రమైన బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దాతలు జాపతి అభిలాష్ జ్ఞాపకార్థముగా జాపతి జలజ సహకారంతో మంగళవారం మద్యాహ్నం గర్భిణులు, బాలింతలకు సాయిభోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో గర్భిణులకు, బాలింతలకు రోగులకు, సాయి భోజన్ అన్నదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం కూడా సాయిభోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, కోశాధికారి జక్కం నాగమణి, సభ్యులు కొంక శ్రీనివాస్ సేవకులు ఇగురపు భాస్కర్, రావుల స్వామి జక్కం శివరాం, ఏనుగు హేమలత, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.









కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

# భక్తి శ్రద్ధలతో దీపావళి వేడుకలు

**✪ అంబరాన్నంటిన సంబరాలు ✪ హోరెత్తించిన బాణసంచా మోతలు**
**✪ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు**





ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు దంపతులు..

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

ఇళ్ల ముంగిళ్లలో జ్యోతుల కాంతులు.. వీధివిధిలో బాణసంచా మోతలు... ఇలా ఎన్నో విశేషాల సమాహారమైన దీపావళి పండుగను చిన్న,పెద్దా తేడా లేకుండా అందరూ ఆనందోత్సాహాల మధ్యయ జరుపుకున్నారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణ, మండల వ్యాప్తంగా ఈ సంబరాలు అంబరాన్నంటాయి. రోజంతా పూజలు, నోములతో గడిపిన ప్రజలు రాత్రి బాణసంచా మోతలో హోరెత్తించారు. పట్టణంతో పాటు మండలంలోని మారుమాల గ్రామాల్లో సైతం నరక చతుర్థతిని ప్రజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఇళ్లలోనే గాక అన్ని వ్యాపార కేంద్రాలు, షాపుల వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు లక్ష్మిపూజలు నిర్వహించారు. బంతిపూల తోరణాలు, దేవతాపూజలు, వ్రతాలు, దీపాల వరుసల వెలుగులతో పట్టణంతో పాటు గ్రామాల్లో కళకలలాడింది. ప్రత్యేకించి దుకాణాల్లో, పలు ప్రైవేటు వ్యాపార సంస్థల్లో బంతిపూలు, మామిడాకులతో అలంకరించారు అలాగే ఇళ్లలో కేదారేశ్వరగౌరీ నోములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం నుండి రాత్రి వరకు చిన్నారులు, యువతీ యువకులు మొదలుకుని అంతా బాణసంచా కాలుస్తూ ఉల్లాసంగా గడిపారు. గుమాల్ల ముందు చిచ్చుబుడ్లు, ఆకాశంలో తారాజువ్వలు, చిన్నారులతో చేతుల్లో కాకరపువ్వొత్తులు, యువకులు కాల్చే పటాసులతో ఆనందం వెల్లివిరిసింది.

దీపావళి పండుగను పురస్కరించుకుని పలువురు ప్రముఖుల ఇండ్లలో, వ్యాపార సముదాయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రత్యేక పూజల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ గిరీష్‌కుమార్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.





ఆసిఫాబాద్, ప్రభాతవార్త

దీపావళి పండుగను జిల్లా కేంద్రంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయమే లేచి స్నానాలు ముగించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండ్ల వద్ద, వ్యాపార కూడళ్ల వద్ద విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి నివాసంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు దీపావళి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లను అందజేశారు.

# ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయం భావితరాలకు అందించాలి

**✤ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు ✤ దండారి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ దంపతులు**

జైనూర్,ప్రభాతవార్త

ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ఆదివాసిలపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు అన్నారు. శనివారం రాత్రి మండలంలోని మార్లవాయి గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ దంపతులు, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఐటిడిఏ పీవో వరుణ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి పాల్గొన్నారు. దండారి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడంపై అభినందనలు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన 10 వేల రూపాయల చెక్కును దండారి బృందానికి అందించారు. ఆదివాసులతో కలిసి గుస్సాడి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ కనక రాజు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, ఏడీడబ్ల్యూవో పురుషోత్తం, తదితరులు ఉన్నారు.







## దండారి ఉత్సవాల్లో విమలక్క

జైనూర్,ప్రభాతవార్త

మండలంలోని మార్లవాయి గ్రామంలో జరుగుతున్న దండారి ఉత్సవాల్లో సోమవారం తెలంగాణ ఉద్యమ గాయకురాలు, ప్రజాకవి విమలక్క హాజరయ్యారు. ఆదివాసి సంప్రదాయ వేషాధారణలో హాజరై దండారి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఏత్మసూర్ దేవతకు పూజలు నిర్వహించి ఆదివాసులతో కలిసి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు వెడ్మ బొజ్జు, నాయకులు ఆత్రం భుజంగ్‌రావు, సునితక్క, కనక వెంకటేశ్వర్‌రావు, మొహమ్మద్ ముబీన్, తదితరులు ఉన్నారు.



## విద్యుత్ బకాయిలు వందశాతం వసూలు చేయాలి

**- ఎన్‌పీడీసీఎల్ కంపెని డైరెక్టర్ గణపతి**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

బకాయి పడ్డ విద్యుత్ బిల్లులను వందశాతం వసూలు చేయాలని ఎన్‌పీడీసీఎల్ కంపెని డైరెక్టర్ గణపతి విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంతో పాటు మండలంలోని భట్టుపల్లి గ్రామంలో ఆకస్మీకంగా పర్యటించి విద్యుత్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బకాయిలు చెల్లించిన వారి విద్యుత్ సరఫరా నిలివేయాలని, అక్రమంగా విద్యుత్ చౌర్యానికి ప్పాల్పడితే అట్టివారిపై కేసులు నమోదు చేయాలని అన్నారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని సూచించారు. వారి వెంట ఎస్ఈ వి. వాసుదేవ్, డీఈఈ వాసుదేవ్, ఏడీఈ శ్రీనివాస్, ఏఈలు జగన్మోహన్, కమలాకర్, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 10 గంటలకు ఉట్నూర్‌లోని కేబి కాంప్లెక్స్ యువజన శిక్షణ కేంద్రంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివిధ ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలు కంపెనిల్లో సుమారు 1110 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆకస్తి గల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు హాజరుకావడానికి వచ్చే ముందు వారి బయోడెటా, విద్యార్హత, కుల ధృవీకరణ పత్రాల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. దీనికి గాను వయస్సు 18 నుండి 35 ఏళ్ల వరకు ఉండాలన్నారు.

# ఎస్ఐ ప్రిలిమ్స్‌లో సత్తా చాటిన బీసీ స్టడి సర్కిల్ విద్యార్థులు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పట్టణంలోని బిసి స్టడి సర్కిల్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు పోలీస్ శాఖ నిర్వహించిన ఎస్ఐ,కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరిక్షలో ఉత్తిర్ణత సాధించారు.ఎస్ఐ అభ్యర్థులు 21 మంది ఉత్తిర్ణత సాధించారు.కానిస్టేబుల్‌లో 29 మంది ఉత్తిర్ణత సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులను అభినందిస్తు ట్విటర్‌లో పోస్ట చేశారు.

**కలెక్టర్ ట్విట్‌కు మంత్రి కేటిఆర్ స్పందన:** సిరిసిల్ల బీసి స్టడి సర్కిల్లో ఉచిత శిక్షణ పొందుతూ ఇటివల నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్ ,కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మంత్రి కేటిఆర్ అభినందనలు తెలిపారు.సిరిసిల్ల బీసి స్టడి సర్కిల్ శిక్షణ పొందిన ఉత్తీర్ణత పోందిన విద్యార్థులను కలెక్టర్ ట్విట్ ను మంత్రి కేటిఆర్ రిట్వీట్ చేస్తు అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ





**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** మంగళవారం రోజున పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ చేపట్టారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ముఖ్య అతిథిగా హాజరై సిరిసిల్లలోని అంబేద్కర్ చౌరస్తా నుండి నేతన్న చౌక్, కొత్త చెరువు గుండా మానేరు తీరాన గల బతుకమ్మ ఘాట్ వరకు ఉత్సాహంగా సాగిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీసు ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరుల త్యాగాలను స్పూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ మన్ననలు పొందాలని ఆయన సూచించా రు. తెలంగాణ పోలీసులకు దేశంలోనే మంచి పేరుందని, దానిని మరింత ఇనుమడింపజేసే విధంగా పనిచేయాలన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతిఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందవచ్చన్నారు. ప్రతిఒక్కరూ ప్రతిరోజు ఒక గంటసేపు సైక్లింగ్ చేయాలన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, ఓపెన్ హౌస్, సైకిల్ ర్యాలీ, రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహించామని వీరికి 31వ తేదీన బహుమతులు అందిస్తామన్నారు. ఈ ర్యాలీలో సీఐలు అనిల్ కుమార్, ఉపేందర్, ఆర్ఐలు కుమారస్వామి, యాదగిరి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియా ఎవరెవరికి ఎంతెంత ఇచ్చింది ?

- కోటి రూపాయలకు పైగానే పంపిణీ జరిగింది - త్వరలోనే బట్ట బయలు కానుందా?



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) జాబ్స్ మాఫియా నిర్వహకులు ఈ ప్రాంతంలోని ప్రముఖులకు ఎంతెంత ఎంత మందికి ఎంత పంచారు అనేది కీకలమైన చర్చనీయాంశం అయింది. అమాయక నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయల చొప్పన వసూలు చేసిన మొత్తం కొన్ని కోట్లు చేరింది. డబ్బులు భారీ మొత్తంలో వసూలు కావడంతో ఈ వ్యవహారంపై అందరి కన్ను పడింది. ప్రముఖులకు కొంత ఇస్తే ఏదైనా సమస్య సష్టించరు అని అన్ని రకాల ఆలోచనలు కూడా చేసి ఈ ప్రాంతంలోని కొంత మంది ప్రముఖులకు కొంత డబ్బులు పంచినట్లు బయట పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ డబ్బు కొద్ది గొప్పగా కాదు ఒక కోటి రూపాయల నగదు డబ్బులు ఈ ప్రాంతంలోని రాజకీయ పార్టీల నాయకులకు, సబ్ కాంట్రాక్టర్లు ఇచ్చినట్లు లెక్కలు చూపిస్తున్నాయి. అలాగే కొందరికి డబ్బులు, మరి కొందరికి కొంత డబ్బులు, కొన్ని కేసులు, కేసులంటే వారికి సంబంధించిన యువకులను ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగంలో పెట్టుకోవడం, ఇలా ఎవరెవరి స్థాయి వారి వారి కెపాసిటీని బట్టి వారికి డబ్బులు, వారికి కేసులు చేయడం జరిగినట్లు ఈ ప్రాంతంలో కోడై కూస్తుంది. ఇక ఈ వ్యవహారంలో దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నట్లు బహిరంగంగానే ప్రచారం జరుగుతంది. ఈ విషయాన్ని ఒక సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో కూడా అఖిల పక్షం కమిటీ నాయకులు సైతం అంగీకరించారు. ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియా దళారులు కొంత మంది ప్రముఖులకు డబ్బులు ఇచ్చిన మాట వాస్తవమే. ఇందులో తక్కువ మొత్తంలో కాదు సుమారు కోటి రూపాయలు సబ్ కాంట్రాక్టర్లు పలువురు ప్రముఖులకు నగదు డబ్బులు ఇచ్చినట్లు అఖిల పక్ష కమిటీ సభ్యులు సూచన ప్రాయంగా విలేకరులకు తెలిపారు. అంటే ఇక్కడ ఎక్కువ మందికి ఇచ్చారా, తక్కువ మందికి ఎక్కువ డబ్బులు ఇచ్చారా అనే విషయంపై ఒక స్పష్టత రావాలి. అలాగే ఏఏ రాజకీయ పార్టీల నాయకులకు ఇచ్చారు అనే విషయం కూడా స్పష్టతను ఇవ్వలేదు. సమయం వచ్చినప్పుడు బండారమంతా బయటకి చెపుతామని మాత్రం అఖిల పక్ష కమిటీ సభ్యులు తెలిపారు. అంటే డబ్బుల గురించి రాజకీయ పార ఈటల నాయకులు ఏ స్థాయికి దిగజారి పోతున్నది ప్రజలకు అర్థం అవుతుంది. డబ్బు వస్తుంది అంటే ఎంత పాపపు సొమ్ము అయినా పర్వాలేదు చీకటి ఒప్పందంకు నాయకులు సిద్ధమవుతున్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు అయితే పూర్తిగా నిరుపేదలు అయిన వారి డబ్బులు పుంచుకున్నారు. పంచి పెట్టారు. ఈ లెక్కలు ఎలా తేలుతాయో, కట కటాల పాలైన వారను బయటకు వచ్చి నోరు విప్పితేనే విషయాలు పూర్తిగా బహిరంగం అవుతాయని పలువురు భావిస్తున్నారు.




# యువత శ్రమశక్తితోనే దేశార్థికాభివృద్ధి సాధ్యం

- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- వృత్తి నైపుణ్య కేంద్రాలను సద్వినియోగించుకోవాలి
- మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** యువత శ్రమశక్తితోనే దేశ ఆర్థికాభివృద్ధి మరింత సాధించేందుకు దోహద పడుతుందనీ మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు సూచించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని జీఎంఆర్ వరలక్ష్మి పౌండేషన్ ఇనిస్టిట్యూట్‌ను పరిశీలించి, తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం వృత్తి నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి,చదువు లేని యువతకు సైతం ఉపాధి మార్గాలను చూపాలన్నారు.ప్రపంచంలోనే ఏ దేశంలోని లేని యువత మనదేశంలో ఉన్నారని, వారిని సక్రమంగా వినియోగించుకుంటునే దేశా అభివృద్ధి భాగస్వాములు అవుతారని అన్నారు. చదువులో ఫెయిల్ అయిన వారిని గుర్తించి, వారికి తగిన ప్రోత్సహం అందించాలన్నారు. అదేవిధంగా చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు చేయడం వల్లే దేశా ఆర్థిక వృద్ధి పెరుగుతుందన్నారు. పాసైనా విద్యార్థులకు ఎలాగైతే ఉద్యోగ అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందో, అదేవిధంగా ఫెయిల్ ఐన విద్యార్థులకు సైతం ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా కార్యచరణ రూపొందించాలన్నారు. మహిళలు సైతం స్వయం ఉపాధి పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ, బొల్లారం తిరుపతి, నాయకులు రామచంద్రం, రవీందర్, ఆసరిదేవరాజు, సురేష్‌గౌడ్, ఒగ్గు ప్రభాకర్, రాజుకుమార్ తదితరులు ఉన్నారు.

# బెస్ట్ టీచర్‌గా ప్రొఫెసర్ డా.గంప విజయకుమార్

- ఫార్మసీ టీచర్స్ ట్రస్ట్ ప్రకటన
- అభినందనలు తెలిపిన పలువురు ఫార్మసిస్టులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారం అందుకోనున్న ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్ .పార్మసీ టీచర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2020 సంవత్సరానికి గాను ఫార్మసీ కళాశాలలో ఒక డీన్‌గా ప్రిన్సిపల్‌గా ఉంటూ ఉత్తమ విద్యను బోదిస్తున్న ప్రొ.డా.గంప విజయకుమార్‌ను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రకటించిన ఫార్మసీ టీచర్స్ ట్రస్ట్ అధ్యక్షులు విలియం క్యారీ.ఈ సందర్భంగా విలియం క్యారీ మాట్లాడుతూ డా.గంప విజయ కుమార్ ఒక ప్రొఫెసర్‌గా కళాశాలకే మంచి పేరు తెచ్చారని,విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఆయన మెరుగైన పాత్ర పోషించారని కొనియాడారు.విద్యార్దుల భవిష్యత్ కార్యాచరణ కోసం నూతన నైపుణ్యత వారికి అందించారని తెలిపారు. ఫార్మసీ టీచర్స్ ట్రస్ట్ ద్వారా డా.గంప విజయకు మార్‌ను ఉత్తమ ఉపాధ్యాయునిగా ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.నవంబర్ 19వ తేదీనా విష్ణు ఇనిస్ట్యూట్ ఫార్మసిటికల్ ఎడ్యూకేషన్ రీసేర్చ్ నర్సాపూర్ మెదక్ జిల్లాలో నిర్వహించబోయే అవార్డు సేర్మని కార్యక్రమంలో సన్మాన కార్యక్రమం ఉంటుందని ఆయన ప్రకటించారు.

